# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
1-8-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 130

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# ఎప్పటికీ నేనే!

## 2034 వరకు ముఖ్యమంత్రిగా ఉంటానంటున్నారు రేవంత్

కాంగ్రెస్ సీనియర్ల గుస్సా

హై కమాండ్ కు ఫిర్యాదు

లెక్కచేయని రేవంత్ రెడ్డి

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దూకుడుగా ముందుకు సాగుతున్నారు. దూకుడు ప్రకటనలు చేస్తున్నారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రి అని తనకు తాను ప్రకటించుకున్నారు. ఒక ప్రాంతీయ పార్టీ అధినేతలు కూడా ఇటువంటి ప్రకటనలు చేసేందుకు సాహసించరు. అటువంటిది ఢిల్లీ హై కమాండ్లు శాసించే కాంగ్రెస్ పార్టీలో ఉంటూ.. దశాబ్దాలుగా ఉన్న సీనియర్లను కాదని సీఎం పదవి చేపట్టిన రేవంత్ స్వయంగా ఈ ప్రకటన చేయడం విశేషం. కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీనియర్లకు ఇది ఎంత మాత్రం మింగుడు పడడం లేదు. దీనిపై హై కమాండ్ కు ఫిర్యాదు చేసేందుకు సీనియర్లు సిద్ధపడుతున్నట్లు ప్రచారం నడుస్తోంది.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో

- మిగతా 2,3వ పేజీలో

# టార్గెట్ సీఎం రేవంత్!

క్రిమినల్ వేస్ట్ అనే కామెంట్ చుట్టూ రాజకీయం

పొలిటికల్ అస్త్రంగా మార్చే ప్రయత్నం

బీఆర్ఎస్ కొత్త ప్రచారం



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను సెంటిమెంట్ అస్త్రంగా మార్చే ప్రయత్నం జరుగుతోందా? స్కిల్స్ లేని ఇంజనీరింగ్ చదువులు వేస్ట్





# ప్రతిక్షణం.. ఉద్విగ్నం!

నేడు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం

ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జాతికి అంకితం

ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ తీరనుంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం శనివారం జరగనుంది. ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభోత్సవం చేయనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోంది. సీఎం చంద్రబాబు ఇప్పటికే పలుమార్లు సమీక్షలు జరిపారు. 11 మంది మంత్రులతో కమిటీని ఏర్పాటు చేశారు.

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల బృందం, రాష్ట్ర యంత్రాంగం అంతా విజయనగరంలోనే మోహరించింది. గత కొద్దిరోజులుగా ఏర్పాట్లు చేస్తూ వస్తోంది.

**షెడ్యూల్ ఖరారు..:** మరోవైపు ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనకు సంబంధించి షెడ్యూల్ను ఖరారు చేస్తూ ప్రత్యేక ప్రకటన జారీ చేసింది ప్రధానమంత్రి కార్యాలయం.

- మిగతా 2వ పేజీలో

# 10 వేల కోట్లే లక్ష్యం!

ఎల్ఆర్ఎస్ ఫీజుల గడువు మళ్లీ పెంపు

నవంబరు 30 వరకు అవకాశమిచ్చిన ప్రభుత్వం

ఖజానాకు ఆదాయం కోసం ప్రయత్నం

25 శాతం రాయితీ కూడా కొనసాగింపు

రాష్ట్రంలోని ఇళ్ల స్థలాలు, లేఅవుట్లకు సంబంధించి ఎల్ఆర్ఎస్ పొందేందుకు దరఖాస్తుదారులకు తెలంగాణ ప్రభుత్వం మరోసారి ఊరట కల్పించింది.

- మిగతా 2,వ పేజీలో



# ట్రైనీ ఐపీఎస్ కేసులో సంచలనం!

ఉదయ్ కృష్ణారెడ్డికి వ్యతిరేకంగా సహచరుల వాంగ్మూలం

పోలీసుల స్వాధీనంలో సెల్ ఫోన్, ల్యాప్టాప్

- మిగతా 2,వ పేజీలో





# పెద్దిరెడ్డికి రోజాతో చెక్!

జగన్ సరికొత్త వ్యూహం

ఫ్యామిలీతో బిజెపికి దగ్గరవుతున్న పెద్దిరెడ్డి

అందుకు విరుగుడుగా రోజాను ప్రయోగిస్తున్న వైసీపీ అధినేత

- మిగతా 2,వ పేజీలో

# ఈసారి బీఆర్ఎస్ నేత!

మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పై లైంగిక వేధింపుల కేసు



ఓ యువతి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పంజాగుట్ట పోలీసులు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణలో మరో రాజకీయ బాంబు పేలింది. పినపాక మాజీ ఎమ్మెల్యే, భారత రాష్ట్ర సమితి నేత రేగా కాంతారావు వివాదంలో చిక్కుకున్నారు. ఆయనపై లైంగిక వేధింపుల కేసు నమోదయింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనను లైంగికంగా

- మిగతా 2,వ పేజీలో

# విదేశీ విద్యార్థులపై ఫీజుల పిడుగు

లక్ష డాలర్ల ఫీజుపై ట్రంప్ కసరత్తు



# పవన్ వస్తారా? రారా?

భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవ అతిథులు కనిపించని పేరు

అనారోగ్యంతో శస్త్ర చికిత్స ..కొద్దిరోజులుగా విశ్రాంతి

అందుకే స్పష్టత కరువు

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరు కావడం లేదా? అలా జరుగుతున్న ప్రచారంలో నిజం ఎంత? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్ లో అదే చర్చ నడుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



- మిగతా 2,వ పేజీలో

# ట్రైనీ ఐపీఎస్ కేసులో సంచలనం!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:** ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కేసు మరింత బిగుసుకుంటోంది. ట్రైనింగ్ లో ఉన్న సమయంలో ఇతర ట్రైన్ ఐపీఎస్ లతోను సరిగ్గా సంబంధాలు లేవని స్పష్టమవుతుంది. ఆయనకు వ్యతిరేకంగా చాలామంది ట్రైని ఐపీఎస్లు వాంగ్మూలాలు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. ఉదయ్ కృష్ణారెడ్డి పై లైంగిక పరమైన ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు రిమాండ్ రిపోర్టులో సంచలన అంశాలను పొందుపరిచారు. కేసు విచారణలో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీకి చెందిన సిబ్బందితోపాటు ఉదయ్తో శిక్షణ పొందుతున్న పలువురు ట్రైనీ ఐపీఎస్ అధికారులను కూడా సాక్షులుగా చేర్చారు.

**ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా..**

ఈ కేసులో ఉదయ్ కృష్ణారెడ్డి రిమాండ్ ఖైదీగా ఉన్నారు. 14 రోజులపాటు ఆయనకు రిమాండ్ విధిస్తూ న్యాయస్థానం తీర్పు చెప్పింది. అయితే ఆయన నుంచి మరిన్ని వివరాలు సేకరించేందుకు పోలీసులు కస్టడీ కోరినట్లు తెలుస్తోంది. ట్రైనీ ఐపీఎస్ అయిన బాధితురాలితో పరిచయం పెరిగిన తర్వాత.. ఉదయ్ ప్రవర్తనలో తీవ్రమైన మార్పులు వచ్చినట్లు తెలుస్తోంది. వింతగా ప్రవర్తించేవారని.. అనుచితంగా వ్యవహరించే వారిని.. అందుకే బాధితురాలు ఆయనకు మెల్లగా దూరం పెట్టడం ప్రారంభించినట్లు తెలుస్తోంది. తనను దూరం పెడుతుందన్న కక్షతో ఉదయ్ కృష్ణారెడ్డి ఆమెపై తీవ్రస్థాయిలో కక్షపించుకుని.. వేధింపులకు గురి చేయడమే కాకుండా చివరకు భౌతిక దాడికి.. హత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసులు రిమాండ్ రిపోర్ట్ లో వెల్లడించడం విశేషం.

## నివాసంలో తనిఖీలు..

మరోవైపు కేసు విచారణలో భాగంగా పోలీసులు హైదరాబాద్ అశోక్ నగర్ లోని ఉదయ కృష్ణారెడ్డి నివాసంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఒక సెల్ ఫోన్ తో పాటు ల్యాప్టాప్ ను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆ సెల్ ఫోన్ లో కొన్ని రహస్య వీడియోలను సేవ్ చేసి ఉంచుకున్నట్లు తెలుస్తోంది. అందులో డిజిటల్ ఆధారాలను, వీడియో కంటెంట్ను విశ్లేషించేందుకు, డిలీట్ చేసిన డేటాను రికవరీ చేసేందుకు స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్, ల్యాప్ టాప్ ను ఫొరెన్సిక్ ల్యాబ్ కు పంపాలని పోలీసులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితులన్నీ గమనిస్తుంటే ట్రైనీ ఐపీఎస్ ఉదయ కృష్ణ రెడ్డి ఈ కేసు నుంచి బయటపడే ఛాన్స్ లేదని తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# ఈసారి బీఆర్ఎస్ నేత!



వేధించడంతో పాటు బెదిరింపులకు పాల్పడ్డారంటూ ఓ యువతి హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. యూట్యూబ్ ఛానల్ నిర్వహణ, వ్యాపార వ్యవహారాల నేపంతో పరిచయం పెంచుకొని.. ఆపై తన పట్ల అభ్యంతరకరంగా ప్రవర్తించారని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణను వేగవంతం చేశారు.

**పోలీసుల ప్రాథమిక విచారణ..**

పోలీసుల ఫిర్యాదులో ప్రాథమికంగా కొన్ని అంశాలు తేలాయి. బాధితురాలికి వివాహం చేసుకుంటానని ఆశ చూపిన కాంతారావు.. ఆమె వద్ద ఉన్న ప్రైవేటు ఫోటోలను ఆధారం చేసుకుని.. తీవ్ర స్థాయిలో బ్లాక్మెయిలింగ్ కు పాల్పడినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడి పేరుతో ఆమె నుంచి నాలుగు లక్షల రూపాయల వరకు తీసుకుని.. తిరిగి ఇవ్వకుండా ఆర్థిక మోసానికి పాల్పడ్డారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. నిందితుడి నుంచి తనకు ప్రాణ హాని ఉందని కూడా ఆ ఫిర్యాదులో పేర్కొంది. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులను ఆశ్రయించింది.

**సీరియస్ గా విచారణ..**

అయితే ఓ మాజీ ఎమ్మెల్యే పై ఫిర్యాదు కావడంతో పోలీసులు సీరియస్ గా తీసుకున్నారు. ప్రాథమిక విచారణ అనంతరం పంజాగుట్ట పోలీసులు కాంతారావు పై లైంగిక వేధింపులు, మోసం, బెదిరింపుల సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఆరోపణలపై క్షేత్రస్థాయి ఆధారాలు, డిజిటల్ సాక్ష్యాలు సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఓ ప్రతిపక్ష పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే పై ఇలాంటి తీవ్రమైన లైంగిక ఆరోపణలు రావడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

**రాజకీయ రంగు..**

తెలంగాణలో వరుసగా రాజకీయ నాయకులకు సంబంధించిన కేసులు నమోదవుతుండడం సంచలనంగా మారింది. లైంగిక వేధింపుల కేసుల్లో నాయకులు వారి కుటుంబ సభ్యులు చిక్కుకోవడం పరిపాటిగా మారింది. అయితే ఇలా ఆరోపణలు వచ్చిన మరుక్షణం దానికి రాజకీయ రంగు పులుముకుంటోంది. కేంద్రమంత్రి కుమారుడి వివాదం ఎంతవరకు దారి తీసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీ మాజీ ఎమ్మెల్యే కావడంతో.. కచ్చితంగా ఇది రాజకీయ ప్రేరేపితంగా మారే అవకాశం కూడా ఉంది.

# టార్గెట్ సీఎం రేవంత్!





అనే వ్యాఖ్యను భారత రాష్ట్ర సమితి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తుందా? ఈటెల రాజేందర్ వంటి నేతల ఇంజనీర్లను క్రిమినల్స్ అన్నట్లుగా సెంటిమెంట్ రేపేందుకు ప్రయత్నం చేస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. రైట్ స్కిల్స్ లేకుండా ఇంజనీరింగ్ చదవడం క్రిమినల్ వేస్ట్.. అన్న రేవంత్ మాటలను ఆసరాగా చేసుకుని భారత రాష్ట్ర సమితి కొత్త ప్రచారానికి తెరలేపింది. దానికి బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ తోడయ్యారు.

**బాధ్యతగానే కామెంట్..**

కేవలం ఫీజు రీయింబర్స్మెంట్ కోసమే ఇంజనీరింగ్ చదువుతున్న వారు తెలంగాణలో ఉన్నారు అనేది ఒక విమర్శ ఉంది. దానిని గుర్తు చేస్తూ బహుశా సీఎం రేవంత్ రెడ్డి ఆ వ్యాఖ్య చేసి ఉంటారు. కానీ దానిని రాజకీయ అస్త్రం గా మార్చుకునే పనిలో ఉంది భారత రాష్ట్ర సమితి. సీఎం నేరుగా ఇంజనీర్లని క్రిమినల్స్ అని సంబోధించారు అంటూ సోషల్ మీడియాలో ప్రచారం ప్రారంభించింది. అయితే ఈ ప్రకటనను కేవలం రాజకీయ కోణంలోనే చూస్తూ రచ్చ చేయడం కంటే.. ఆ వ్యాఖ్యల్లోని అసలు భావాన్ని.. దాని వెనుక ఉన్న సామాజిక, ఆర్థిక విశ్లేషణను నిష్పాక్షికంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.


**అది పెద్ద నేర పదప్రయోగం కాదు..**

ఒకసారి ఇంగ్లీష్ పదాన్ని నిశితంగా గమనిస్తే.. క్రిమినల్ వేస్ట్ అనే పదాన్ని నేరుగా చట్టపరమైన నేరం అనే అర్థం లో వాడరు. ఇది ఒక విషయాన్ని తీవ్రంగా చెప్పేందుకు ఉపయోగించే పదప్రయోగం. రోజురోజుకు దిగజారుతున్న విద్యా ప్రమాణాలు, నైపుణ్యాలు లేక ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు పడుతున్న అవస్థలను ఉద్దేశించి సీఎం రేవంత్ ఈ పదాన్ని ప్రయోగించి ఉంటారు. ఆయన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ చూపిస్తున్నారు. కష్టపడి చదువుకునే ఇంజనీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి ఆయన ఆ వ్యాఖ్యలు చేయలేదు.

**ఇంజనీరింగ్ తో ఉపాధి ఏది..**

తెలంగాణలో వేలాదిమంది విద్యార్థులు ఇంజనీరింగ్ చదువుతున్నారు. ఏటా వేలాదిమంది ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని బయటకు వస్తున్నారు. అందులో ఎంతమందికి ఉద్యోగాల అవకాశాలు లభిస్తున్నాయి అనేది ఒక ప్రశ్న. చాలామంది నామమాత్రపు జీతాలతో నైపుణ్యానికి సంబంధంలేని ఉద్యోగాలు చేస్తున్నారు. నాలుగు సంవత్సరాల పాటు తల్లిదండ్రులు లక్షలాది రూపాయలు ఫీజులు చెల్లిస్తున్నారు. బహుశా దీనిని గుర్తించి సీఎం రేవంత్ రెడ్డి క్రిమినల్ వేస్ట్ అనే పదాన్ని వాడుంటారు. యువతను దృష్టిలో పెట్టుకుని ఆయన ఇలా వ్యాఖ్య చేసి ఉంటారు. కానీ ఆ వ్యాఖ్యను పట్టుకుని రాజకీయ లబ్ధి పొందాలని చూస్తుంది బిఆర్ఎస్. దానికి వంత పాడుతున్నారు బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్. మున్ముందు ఈ వ్యాఖ్య చుట్టూ మరింత రాజకీయం అల్లి జటిలం చేసే ఉద్దేశం కనిపిస్తోంది. అంతకుమించి ఏమీ లేదు కూడా.

# 10 వేల కోట్లే లక్ష్యం!



ఎల్ఆర్ఎస్ ఫీజులు , చార్జీల చెల్లింపునకు నవంబరు 30వ తేదీ వరకు అవకాశం కల్పిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా ఎల్ఆర్ఎస్ ఫీజులపై ఇప్పటికే అమలులో ఉన్న 25 శాతం రాయితీని కూడా కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు మున్సిపల్ పరిపాలన, పట్టణాభి వృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ జీఓ ఎంఎస్ నంబర్ 213ను విడుదల చేశారు. రాష్ట్రంలో అనుమతిలేని లేఅవుట్లను క్రమబద్ధీకరిం చేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎల్ఆర్ఎస్ పథకాన్ని ప్రవేశపెట్టింది. దీనికి రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25.70 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు. అయితే.. ఫీజుల చెల్లింపులు, దరఖాస్తుల పరిష్కారం ఆశించిన స్థాయిలో జరగకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజులపై మొదట 50 శాతం.. ఆ తర్వాత 25 శాతం రాయితీ ప్రకటించింది. కానీ,,ఇప్పటికే పలుమార్లు గడువు పొడిగించినప్పటికీ ప్రజల నుంచి ఆశించిన స్పందన రాలేదు. మరోవైపు.. ఫీజులు చెల్లించిన దరఖాస్తులను కూడా పూర్తిస్థాయిలో పరిష్కరించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా.. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ప్లానింగ్ అధికారులు.. ఇతర సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నం కావడంతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ఆలస్యమైంది. దీంతో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ లోనే ఉండిపోయాయి. వాటన్నింటినీ తిరిగి పరిశీలించడం, పరీక్షించడం చేయాల్సి ఉంది.

**భారీ ఆదాయంపై గురి..**

ఎల్ఆర్ఎస్ ద్వారా దాదాపు రూ.10 వేల కోట్ల ఆదాయం వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. అయితే ఇప్పటివరకు సుమారు రూ.2 వేల కోట్ల మేరకే వసూళ్లు జరిగినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో దరఖాస్తుదారులకు మరో అవకాశం కల్పిస్తూ ఆగస్ట్ 1వ తేదీ నుంచి నవంబర్ 30 వరకు నాలుగు నెలల పాటు గడువు పొడిగించింది. ఇప్పటికే ఎల్ఆర్ఎస్కు దరఖాస్తు చేసుకుని ఫీజులు చెల్లించని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రభుత్వం సూచించింది. సంబంధిత శాఖలు ఉత్తర్వులను వెంటనే అమలు చేసి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. మరి దీనిని ఎంతమంది సద్వినియోగం చేసుకుంటారన్నది చూడాల్సి ఉంది.

# ప్రతిక్షణం.. ఉద్విగ్నం!



శనివారం ఉదయం 10:45 గంటలకు ప్రత్యేక విమానంలో భోగాపురం ఎయిర్పోర్ట్ కు చేరుకోనున్నారు ప్రధాని మోదీ. గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మంత్రి నారా లోకేష్ తో పాటు పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు ప్రధాని మోడీకి స్వాగతం పలకనున్నారు. మరోవైపు ఓ 200 మంది విద్యార్థినుల ప్రత్యేక కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు స్వాగత కార్యక్రమంలో. మరోవైపు 13 వేల మంది గిరిజన కళాకారులతో థింసా నృత్యాన్ని ఏర్పాటు చేశారు. గిన్నిస్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు సొంతం చేసుకునేందుకు ప్రత్యేక ఆకర్షణగా దీనిని ఏర్పాటు చేస్తున్నారు. దాదాపు రెండున్నర గంటలపాటు ప్రధాని పర్యటన షెడ్యూల్ ఖరారు అయింది. మధ్యాహ్నం ఒంటిగంట పది నిమిషాలకు ప్రధాని నరేంద్ర మోడీ తిరిగి ఢిల్లీ ప్రత్యేక విమానంలో వెళ్తారు.

**రెండు లక్షల మందితో సభ..**

మరోవైపు ఎయిర్పోర్ట్ ప్రారంభోత్సవ వేడుకలకు దాదాపు రెండు లక్షల మంది హాజరవుతారని అంచనా. ఉత్తరాంధ్ర నుంచి అన్ని జిల్లాల నుంచి జన సమీకరణ చేస్తున్నారు. దాదాపు 5వేల వరకు వాహనాలను ఏర్పాటు చేశారు. సురక్షితంగా వారిని తెచ్చి అంతే సురక్షితంగా స్వస్థలాలకు చేర్చేందుకుగాను అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. ఉదయం బస్సుల్లో ప్రారంభానికి ముందే వారికి టిఫిన్లు అందజేయనున్నారు. మధ్యాహ్నం భోజన ఏర్పాట్లు కూడా చేశారు. ఈ భోజనాలకు సంబంధించి ప్రత్యేక ఏజెన్సీలను నియమించారు. ఈ ఏర్పాట్లకు సంబంధించి మంత్రులకు కీలక బాధ్యతలను అప్పగించారు. జిల్లాల వారీగా వాహనాల పార్కింగ్కు సంబంధించి పది కేంద్రాలను ఏర్పాటు చేశారు.

**7000 మంది పోలీసులతో..**

మరోవైపు ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన దృష్ట్యా ఐదెంచల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, విశాఖ రేంజ్ డీఐజీ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర జిల్లాల ఎస్పీల పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు 7వేల మంది పోలీసులు విధుల్లో పాల్గొనున్నారు. కేంద్ర రక్షణ దళాలతోపాటు మెగా వ్యవస్థలు కూడా పనిచేయనున్నాయి. అడుగడుగునా జల్లెడ పడుతున్నాయి.

# పెద్దిరెడ్డికి రోజాతో చెక్!

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో విభేదాల పర్వం నడుస్తోందా? ముఖ్యంగా పెద్దిరెడ్డిని జగన్మోహన్ రెడ్డి టార్గెట్ చేసుకోనున్నారా? ఆయన పార్టీ మారితే ప్రత్యామ్నాయంగా రోజాను ప్రోత్సహించనున్నారా? అంటే అవును అనే సమాధానం వినిపిస్తోంది. త్వరలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఫ్యామిలీ బీజేపీలో చేరడం ఖాయమన్న ప్రచారం సాగుతోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే సైలెంట్ గా ఉన్న రోజా ఒక్కసారిగా సీన్లోకి రావడం అనుమానాలకు బలం చేకూరుస్తోంది. ఏపీ రాజకీయాలకు, వైసిపి పాలిటిక్స్ కు దూరం కావాలన్న రోజాను.. మళ్లీ క్రియాశీలకం చేయడం వెనుక చాలా వ్యూహం ఉన్నట్లు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

**వరుసగా కేసులు..**

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో దూకుడు కలిగిన నేతలపై ఫోకస్ పెంచింది. ముఖ్యంగా వైసిపి హయాంలో టిడిపి నేతలను ఇబ్బంది పెట్టిన వారి పై కేసులు నమోదు చేసింది. ఈ క్రమంలోనే పెద్దిరెడ్డి ఫ్యామిలీ పై ఫుల్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పై మద్యం కుంభకోణం కేసులో అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపించారు. చాలా రోజులపాటు ఆయన రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. ఆ సమయంలో పెద్దిరెడ్డి ఫ్యామిలీతో సహా రాజమండ్రిలో ఉండి పోవాల్సి వచ్చింది. ఆపై పెద్దిరెడ్డి పై అటవీ భూముల కేసు, మదనపల్లి రెవెన్యూ ఫైల్ దగ్ధం కేసును పెట్టారు. ఇంకా చాలా కేసులను సిద్ధం చేస్తున్నారు. ఒకవైపు కూటమి టార్గెట్ చేస్తుండగా.. మరోవైపు జగన్మోహన్ రెడ్డి తమను పట్టించుకోవడం లేదన్న బాధ పెద్దిరెడ్డి ఫ్యామిలీకి ఉంది. అందుకే పార్టీలో ఉండడం కంటే బయటకు వెళ్ళిపోవడమే మేలన్న నిర్ణయానికి వారు వచ్చినట్లు తెలుస్తోంది.

**తమిళ రాజకీయాల వైపు..**

మరోవైపు మాజీ మంత్రి రోజా ఏపీ రాజకీయాలకు దూరం కావాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం సాగింది. ఇక్కడ ఉండి అనవసరంగా కూటమికి టార్గెట్ అయ్యే కంటే.. తమిళనాడు రాజకీయాల్లో స్థిరపడాలని రోజా ఆలోచన చేసినట్లు తెలుస్తోంది. అక్కడ బుల్లితెరతో పాటు వెండి తెరతో అవకాశాలు పెంచుకొని క్రమేపి తమిళ రాజకీయాల్లో ప్రవేశించాలన్నది రోజా ఆలోచనగా ప్రచారం సాగింది. అయితే చిత్తూరు జిల్లా నగిరి నియోజకవర్గ టికెట్ విషయంలో జగన్ తగిన హామీ ఇవ్వకపోవడం.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో విభేదాలు కారణంగానే రోజా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైసిపి వర్గాలు భావించాయి.

**రోజా యాక్టివ్ వెనుక..**

అయితే ఇప్పుడు మాజీ మంత్రి రోజా మళ్లీ యాక్టివ్ అయ్యారు. దూకుడు ప్రకటనలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. అయితే జగన్ పిలుపుతోనే ఆమె యాక్టివ్ అయినట్లు ప్రచారం సాగుతోంది. పెద్దిరెడ్డి ఫ్యామిలీ బీజేపీకి దగ్గరవుతున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంతోనే.. మాజీ మంత్రి రోజాను జగన్మోహన్ రెడ్డి పిలిపించుకున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ పెద్దిరెడ్డి బిజెపిలోకి వెళ్లిన మరుక్షణం ఆయన ఫ్యామిలీ పై రోజాను ప్రయోగించే అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.



# అవినీతికి అడ్డాగా సరూర్ నగర్ ..
# సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్



**చేతులు తడపనిదే రిజిస్ట్రేషన్ చేయమంటున్న సిబ్బంది**

**జీవో నెంబర్ 131 కు తూట్లు ... ఎల్ ఆర్ ఎస్ లో క్రమబద్ధీకరించని ప్లాట్లను కూడా రిజిస్ట్రేషన్ చేయడం విడ్డూరం**

**ఒకటి కాదు... రెండు కాదు లెక్కకు మించిన ప్లాట్లను సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేసినట్లుగా ఆరోపణలు**

**ఉన్నతాధికారులకు ఫిర్యాదు అయినా చర్యలు శూన్యం**

**సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది అవినీతికి ఉన్నతాధికారులు కూడా వంత పాడుతున్నారా?!**

**సమగ్ర వార్తా కథనం పూర్తి ఆధారాలతో రేపటి సంచికలో...**

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే.. క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది**

## వివాహేతర సంబంధానికి అడ్డు వస్తోందని ప్రియురాలి దారుణ హత్య

### సూట్‌కేస్‌లో మృతదేహం పెట్టి ఒడిశా అడవుల్లో పడేసిన కారు డ్రైవర్

విశాఖపట్నం: వివాహేతర సంబంధానికి అడ్డు వస్తోందనే నెపంతో ఒక కారు డ్రైవర్ తన ప్రియురాలిని దారుణంగా హత్య చేసిన ఉదంతం కలకలం రేపింది మృత దేహాన్ని సూట్‌కేస్‌లో కుక్కి, ఎవరికీ తెలియకుండా పక్క రాష్ట్రమైన ఒడిశాకు తరలించి అడవుల్లో పడేసిన ఘాతుకానికి పాల్పడ్డాడు. పెళ్లి ప్రస్తావన తేవడమే పాపమైంది పోలీసుల కథనం ప్రకారం కంచరపాలెం దుర్గానగర్‌కు చెందిన బొలిశెట్టి సురేష్ కుమార్ (32) కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతడికి పెందుర్తికి చెందిన సంధ్య (20) అనే యువతితో పరిచయం ఏర్పడింది అది కాస్తా వివాహేతర శారీరక సంబంధానికి దారితీసింది. అయితే గత నెల 15వ తేదీన సంధ్య తనను పెళ్లి చేసుకోవాలని సురేష్‌ను కోరింది. దీంతో ఆగ్రహానికి గురైన సురేష్ కుమార్ ఆమెపై విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేశాడు

**సూట్‌కేస్‌లో మృతదేహం రైలులో ఒడిశాకు రవాణా**

హత్య అనంతరం నిందితుడు జగదాంబ సెంటర్‌లో ఒక పెద్ద సూట్‌కేస్‌ను కొనుగోలు చేశాడు సంధ్య మృత దేహాన్ని ఆ సూట్‌కేస్‌లో కుక్కాడు. ఆపై రైలు మార్గంలో ఒడిశాలోని రాయగడ (జేకే పూర్) పరిధిలోని దట్టమైన అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి అక్కడ పడేశాడు ఏమీ తెలియ నట్టు మళ్లీ నగరానికి తిరిగి వచ్చాడు. దుర్గంధంతో వెలుగులోకి సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా అరెస్ట్ అటవీ ప్రాంతంలో ఉన్న ఆ సూట్‌కేస్ నుంచి తీవ్రమైన దుర్గంధం రావడాన్ని గమనించిన ఒడిశా పోలీసులు రంగంలోకి దిగారు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు రైల్వే స్టేషన్లు, పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజ్‌లను క్షుణ్ణం గా పరిశీలించగా సురేష్ కుమార్ గుట్టు రట్టయింది వెంటనే ఒడిశా పోలీసులు విశాఖపట్నం పోలీసుల సహకారంతో నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించారు. తన భార్య తో ఎలాంటి గొడవలు లేకుండా సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతోనే, పెళ్లి చేసుకోమని ఒత్తిడి తెస్తున్న సంధ్యను హత్య చేసినట్లు సురేష్ పోలీసుల ఎదుట నేరాన్ని అంగీ కరించాడు. దీంతో ఒడిశా పోలీసులు నిందితుడిని ట్రాన్సిట్ రిమాండ్‌పై రాయగడ కోర్టుకు తరలించారు.

# ఎప్పటికీ నేనే!

(మొదటి పేజీ తరువాయి)

అన్నట్టుగానే సీఎం.. ఎప్పటికైనా ఈ రాష్ట్రానికి సీఎంను అవుతా అంటూ చాలా సందర్భాల్లో ప్రకటించుకున్నారు రేవంత్ రెడ్డి. కానీ ఆయన మాటలను చాలామంది తేలిగ్గా తీసుకున్నారు. కానీ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు రేవంత్ రెడ్డి. అయితే అది అంత సులువుగా రాలేదు. ఎన్నో అనుమానాలు, సందేహాల మధ్య తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కానీ రోజురోజుకు ఆయన బలపడుతున్నారు. రేవంత్ కు ముఖ్యమంత్రి పీఠం మూన్నాళ్ళ ముచ్చట అన్నవారే.. మరో మూడేళ్లు ఆయన సీఎం గా ఉంటారని చెప్పుకొస్తున్నారు. అయితే మరో టర్మ్ కూడా తానే సీఎం అని రేవంత్ ప్రకటించుకోవడాన్ని సీనియర్లు తట్టుకోలేకపోతున్నారు.

**వాటన్నింటినీ తట్టుకొని..**

వాస్తవానికి కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ. దానిని కూడా తనకు అనుకూలంగా మార్చుకొని ముందుకు సాగుతున్నారు రేవంత్ రెడ్డి. పాలనాపరంగా, రాజకీయపరంగా వరుస విజయాలు సాధిస్తూ సత్తా కలిగిన నాయకుడిగా రూపాంతరం చెందుతున్నారు. కనీసం మంత్రిగా కూడా పని చేయని వ్యక్తి సీఎంగా ఎలా రాణిస్తారు అన్న సందేహాలు రేవంత్ బాధ్యతలు చేపట్టిన తొలి నాళ్లలో వినిపించాయి. అనుకున్నట్టుగానే సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ కు సీఎం కుర్చీ ఓ ముళ్ళ పీఠం లా కనిపించింది. ఖాళీగా ఉన్న ఖజానాతో ఆర్థిక ఇబ్బందులు ఒకవైపు.. కొండల కనిపించిన ఎన్నికల హామీలు మరోవైపు.. సహకరించని సీనియర్లు, మంత్రులు ఇంకోవైపు.. కానీ అన్నింటినీ తట్టుకొని నిలబడ్డారు రేవంత్ రెడ్డి. అందుకే ఆయనలో ఆ ధీమా.

**రాజకీయ శక్తిగా మారి..**

రేవంత్ రెడ్డి రాజకీయంగా రాటు తేలిపోయారు. తెలంగాణలో ఒక రాజకీయ శక్తిగా మారిపోయారు. ఆయనకు కాంగ్రెస్ తోడైంది కానీ.. కాంగ్రెస్ పార్టీకి ఆయన ప్లస్. కాంగ్రెస్లో చాలామంది సీనియర్లు ఉన్నారు. కానీ వారందరికీ లేని చరిష్మను సొంతం



చేసుకున్నారు. అందుకే ఇప్పుడు రేవంత్ రెడ్డిని మార్చే ప్రయత్నం చేయదు హై కమాండ్. ఒకవేళ రేపు ఎన్నికలకు వెళ్లాలన్న రేవంత్ ను ముందు పెట్టుకొని కాంగ్రెస్ వెళ్లాల్సి ఉంటుంది. రేవంత్ మాదిరిగా దూకుడు కలిగిన నేత కూడా కాంగ్రెస్లో కనిపించడం లేదు. పైగా ఇప్పుడున్న నేతలు ఒక నియోజకవర్గానికి.. ఒక జిల్లా వరకు మాత్రమే పరిమితం. కానీ రేవంత్ మాత్రం రాష్ట్రవ్యాప్తంగా తనకంటూ ఒక బలమైన ముద్ర చాటుకున్నారు. అందుకే తనను కాదనకుండా కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్లలేని పరిస్థితిని తెచ్చారు. అందుకే ఆయనలో ఆ ధీమా అని అర్థం అవుతోంది.

# పవన్ వస్తారా? రారా?

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసింది. భవిష్యత్తు తరాలు కూడా మాట్లాడుకునేలా ప్రారంభోత్సవ వేడుకలను జరపాలని నిర్ణయించింది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి మంత్రులు, యంత్రాంగమంతా అక్కడే మోహరించింది. ఉత్తరాంధ్ర జిల్లాల యంత్రాంగాలు కూడా అక్కడే ఉన్నాయి. ఇంతటి కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హాజరు పై సందిగ్ధత కొనసాగుతోంది. దానికి కారణం ఆయన అనారోగ్యంతో బాధపడుతూ ఉండడమే.

**భుజానికి ఆపరేషన్..**

కొద్ది రోజుల కిందట భుజానికి ఆపరేషన్ చేయించుకున్నారు పవన్ కళ్యాణ్. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బొంబాయి లోని ఓ ఆసుపత్రిలో దీనికి సంబంధించి ఆపరేషన్ చేయించుకున్నారు. సీఎం చంద్రబాబు తో పాటు క్యాబినెట్ మంత్రులు పవన్ కళ్యాణ్ ను పరామర్శించారు. అయితే ఆపరేషన్ అనంతరం హైదరాబాదులోని స్వగృహానికి చేరుకున్నారు పవన్. దాదాపు నెలరోజుల పాటు విశ్రాంతి అవసరం అని వైద్యులు సూచించినట్లు అప్పట్లో ప్రచారం నడిచింది. అప్పటివరకు అధికారిక కార్యక్రమాలకు సైతం పవన్ హాజరు కావడం లేదు. అందుకే ఇప్పుడు విమానాశ్రయ ప్రారంభోత్సవానికి హాజరవుతారా లేదా అనే అనుమానాలు ఉన్నాయి. ఇప్పటివరకు అయితే ఎటువంటి ప్రకటన రాలేదు.

**కనిపించని పేరు..**

మరోవైపు ప్రధానమంత్రి టూర్ షెడ్యూల్ ఖరారు అయింది. శనివారం ఉదయం 10:45 గంటలకు ప్రత్యేక విమానంలో ప్రధాని నరేంద్ర మోడీ భోగాపురం ఎయిర్పోర్ట్ కు రానున్నారు. ప్రోటోకాల్ ప్రకారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు తో పాటు కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు స్వాగతం పలుకుతారని ప్రకటన వచ్చింది. అయితే అందులో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉన్నారా? లేదా? అనే దానిపై స్పష్టత లేదు. కేవలం అనారోగ్యం కారణంగా వైద్య సేవలు పొందినందున వైద్యుల సలహా మేరకు ఆయన విశ్రాంతి తీసుకుంటున్నారు. అయితే దీనిపై ప్రభుత్వం కానీ, జనసేన పార్టీ కానీ ఎటువంటి ప్రకటన చేయలేదు.

**ఎప్పుడూ ముగ్గురు కలిసి..**

ప్రధాని నరేంద్ర మోడీ వచ్చిన ప్రతిసారి పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచేవారు. మొన్నటి ఎన్నికలకు ముందు పొత్తు కుదరచడంలో కూడా పవన్ కళ్యాణ్ కీలకంగా మారారు. అప్పట్లో ఎన్నికల ప్రచార సభలో ప్రధాని నరేంద్ర మోడీతో కనిపించేవారు. చంద్రబాబుతో పాటు ఆ ఇద్దరు మెరిసే వారు. తరువాత అధికారంలోకి వచ్చారు. ప్రమాణ స్వీకారం నుంచి ఇప్పటి వరకు ఆ ముగ్గురు నేతలు వేదికలు పంచుకుంటూ వస్తున్నారు. కానీ ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవానికి పవన్ వస్తారా రారా అని తెలియడం లేదు. అయితే తప్పకుండా పవన్ హాజరవుతారని కూటమి వర్గాలు భావిస్తున్నాయి . జనసేన వర్గాలు సైతం ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిపట్ల సీఎం రేవంత్ తీవ్ర దిగ్భ్రాంతి



హైదరాబాద్: నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి పోషించిన పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని ప్రార్థించారు. పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని, తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.

## భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి

**భద్రాచలం కొత్తగూడెం:** భద్రచలం పుణ్యక్షేత్రం దగ్గర గోదావరి నది నీటి మట్టం పెరుగుతోంది. 43 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేసారు. భద్రాచలం వద్ద దిగువకు 9లక్షల 30వేల క్యూసెక్కుల వరద నీటి విడుదల చేసారు. 48 అడుగులకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. గోదావరి పరివాహక, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఎవరూ నదీ తీర ప్రాంతాలకు వెళ్లవద్దని, అధికారుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేసారు.

## విదేశీ విద్యార్థులపై ఫీజుల పిడుగు

న్యూయార్క్: అంతర్జాతీయ విద్యార్థుల నుంచి ట్రంప్ సర్కారు లక్ష డాలర్ల ఫీజు వసూల్ చేసే ప్రణాళిక వేసింది. అమెరికా వర్సిటీల్లో విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత అక్కడే పని చేయాలను కుంటున్న స్టూడెంట్స్ నుంచి లక్ష డాలర్లు వసూల్ చేసే ఆలోచనలో ట్రంప్ సర్కారు ఉన్నట్లు తెలుస్తోంది. వాల్ స్ట్రీట్ జర్నల్ దీనిపై కథనాన్ని రాసింది. హెచ్1-బీ వీసాదారుల నుంచి లక్ష డాలర్ల ఫీజు వసూల్ చేయాలన్న ప్రతిపాదనను అమెరికా కోర్టు కొట్టివేయడంతో.. ట్రంప్ సర్కారు కొత్త మార్గాన్ని అన్వేషిస్తున్నది. విద్యార్థులకు ఇచ్చే ఎఫ్-1 వీసాలకు ఎక్స్‌టెన్షన్‌గా భావించే ఆప్టికల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ వీసాలపై అధిక ఫీజును వసూల్ చేయాలని ఆ దేశ హోంశాఖ భావిస్తున్నట్లు ద వాల్ స్ట్రీట్ జర్నల్ తన కథనంలో వెల్లడించింది. ఓపీటీ ప్రోగ్రామ్ ప్రకారం విదేశీ విద్యార్థులు తాము విద్యను పూర్తి చేసుకున్న ప్రాంతంలో సుమారు మూడేళ్ల వరకు పనిచేసే అవకాశం ఉంటుంది. 2024 నాటి రికార్డుల ప్రకారం సుమారు 4 లక్షల 19వేల విదేశీ విద్యార్థులు ఓపీటీ స్కీమ్ కింద అమెరికాలో పనిచేస్తున్నట్లు తెలిసింది. హెచ్1-బీ వీసాదారులపై లక్ష డాలర్ల ఫీజును వసూల్ చేయడాన్ని అమెరికాలోని టెకీ కంపెనీలు వ్యతిరేకించాయి. అమెరికా వర్సిటీల్లో చదివే విద్యార్థులకు ఆ కంపెనీలే ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంటాయి.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

ఎడిటోరియల్

4

శనివారం

1-8-2026

పార్లమెంట్ సజావుగా సాగడం లేదు. వారం దాటినా కార్యక్రమాలు చేపట్టలేక పోయారు. కేవలం పేపర్ లీక్ బిల్లు మాత్రం ఆమోదం పొందింది. ఇక అనేకానేక సమస్యలు ఉన్నా వాటిపై చర్చ సాగుతుందన్న నమ్మకం లేదు. ఎందుకంటే గతంలోనూ ఇలాగే సాగింది. గత పార్లమెంట్ రికార్డును పరిశీలిస్తే ఇదే కనిపిస్తుంది.

విపక్షాలు కేవలం ఆందోళనలతో పార్లమెంట్‌ను స్తంభింప చేస్తున్నారు. పార్లమెంట్‌లో లాఠీఛార్జ్÷–పై చర్చకు పట్టుబట్టడం ద్వారా తమ మొండి వైఖరిని కనబరుస్తున్నారు. పార్లమెంట్ బయటా ప్లకార్డులతో ప్రదర్శనలు చేస్తున్నారు. విద్యార్థులపై లాఠీఛార్జ్, పెల్లెట్ గన్స్ వాడడంపై నిలదీస్తున్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తుండడంతో సభ సాగడం లేదు. ఇలా ఉభయసభలు రోజూ వాయిదా పడుతూనే ఉన్నాయి.



# పార్లమెంట్‌ను సాగనివ్వని ... లాఠీఛార్జ్, పెల్లెట్ గన్స్!

జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనలపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే బలప్రయోగానికి దిగడంపై ప్రతిపక్ష పార్టీలు హక్కుల సంఘాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అయితే జంతర్ మంతర్ ఘటనలో పలుఉవరు పోలీసులు కూడా తీవ్రంగా గాయపడ్డారు. కొందరి తలలు పగిలాయి. ఎందరో రక్తమోడారు. దీనిపై ఎవ్వరూ మాట్లాడడం లేదని ఆయా కుటుంబాలు వాపోతున్నాయి. ఇదంతా ఒక ఎత్తయితే పోలీసులు రెండురకాల ఒత్తిళ్లను ఎదుర్కొంటుంటారు. ఆందోళనలను అణచివేయడంతో పాటు, తమతను తాము కాపాడుకుంటూ, పై అధికారులను కాపాడాలి. ఈ సందర్భంగా వారు విధిలేని సమయంలో లాఠీఛార్జ్‌కు పాల్పడాల్సి వస్తుంది. ఇకపోతే అనేక సందర్భాల్లో అతిగా కూడా వ్యవహరించిన సంఘటనలు ఉన్నాయి. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత ప్రకారం ఎలాంటి గుంపునైనా చెదరగొట్టడానికి నోటీసులు ఇచ్చిన తర్వాతే బలప్రయోగం చేయాలి. మానవ హక్కుల కమిషన్ నిబంధనల ప్రకారం కౌన్సెలింగ్, హెచ్చరికల తర్వాతే అత్యల్ప బలాన్ని ఉపయోగించాలి. రాజ్యాంగం పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులను క్షేత్రస్థాయిలో పోలీసులు పూర్తిగా కాలరాస్తున్నారు. అరెస్టు సమయంలో పాటించాల్సిన చట్టబద్ధమైన ప్రక్రియలు కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి. అరెస్టు నిబంధనలు ఎల్లప్పుడూ పాటిస్తున్నామని కేవలం 41 శాతం మంది పోలీసులు మాత్రమే అంగీకరిస్తున్నారు. అరెస్టు చేసిన వ్యక్తులకు కారణాలు చెప్పడం, వైద్య పరీక్షలు నిర్వహించడం వంటివి సరిగ్గా జరగడం లేదు. నిందితులు తమ న్యాయవాదిని సంప్రదించే హక్కును శాశ్వతంగా రద్దు చేయాలని 20 శాతం మంది పోలీసులు వాదిస్తున్నారు. లాఠీఛార్జీలు, హింసాత్మక సంఘటనల్లో గాయపడిన పౌరుల లెక్కల విషయంలో అధికారిక గణాంకాలు వాస్తవాలకు దూరంగా ఉన్నాయి. మానవ హక్కుల ఉల్లంఘనలు, కస్టడీ మరణాల వివరాల సేకరణలో మన డేటా వ్యవస్థ విఫల మవుతోంది. పోలీస్ వ్యవస్థలో సమూల సంస్కరణలు తేకపోతే ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. పౌరుల హక్కుల రక్షణతో పాటు చట్ట పాలన సక్రమంగా సాగేలా చూడటమే ప్రజాస్వా మ్యానికి శ్రీరామరక్ష. ఒత్తిళ్లకు తలొగ్గి అక్రమ మార్గాలను ఎంచుకోవడం పోలీసు వ్యవస్థకే తీవ్ర నష్టం కలిగిస్తుంది. పోలీసులు చట్టానికి లోబడి పనిచేసేలా ఉన్నతాధికారులు, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. శిక్షణ సమయంలో మానవ హక్కుల పట్ల అవగాహన పెంచడం ద్వారానే పౌర హక్కుల పరిరక్షణ సాధ్యమవుతుంది. కానీ స్టేటస్ ఆఫ్ పోలీసింగ్ ఇన్ ఇండియా 2025 సర్వేలో వెల్లడైన నిజాలు అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయి. 17 రాష్ట్రాల్లోని 8,276 మంది పోలీసుల అభిప్రాయాలను సేకరించగా విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. పోలీసు శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఎక్కువ మంది తమ చర్యలపై ఎలాంటి విచారణ ఉండకూడదని

భావిస్తున్నారు. ఈ సర్వేలో వెల్లడైన గణాంకాలు దేశంలో పోలీసుల అధికార దుర్వినియోగానికి అద్దం పడుతున్నాయి. సర్వేలో పాల్గొన్న వారిలో 70 శాతానికి పైగా పోలీసులు బాధ్యతల నిర్వహణలో బలప్రయోగం చేసినా తమపై ఎలాంటి శిక్ష పడకూడదని స్పష్టం చేస్తున్నారు. కోర్టు విచారణ లేకుండానే అనుమానితులను అరెస్టు చేసి డిటైన్ చేసే అధికారం పోలీసులకు ఉండాలని 69 శాతం మంది కోరుకుంటున్నారు. ప్రజల్లో భయం పుట్టించడానికి కఠిన పద్ధతులు ఉపయోగించడం అత్యంత అవసరమని 55 శాతం మంది పోలీసులు అభిప్రాయపడ్డారు. నిరసనకారులపై లాఠీఛార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగాలు చూస్తున్నప్పుడు ప్రతీ ఒక్కరి మనసులో మెదిలే ప్రశ్న ఇది. నేరస్థుల పట్ల కఠినంగా వ్యవహరించడానికి సమాజం నుంచి వస్తున్న ఒత్తిడే కారణమని పోలీసులు చెబుతున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో అమాయకులు సైతం పోలీసుల ఆగడాలకు బలవుతున్నారు. నిందితులపై తీవ్రంగా విరుచుకుపడటానికి ప్రజల ఒత్తిడే ప్రధాన కారణమని మూడింట రెండు వంతుల మంది పోలీసులు చెబుతున్నారు. . నేరాల నియంత్రణకు అసాంఘిక శక్తుల ముందస్తు అరెస్టులు చాలా ఉపయోగపడతాయని 48 శాతం మంది స్పష్టం చేశారు. నిర్బంధాల కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేయాలని 43 శాతం మంది కోరుతున్నారు. 2024 రైతు ఆందోళనలు, మణిపూర్ నిరసనల్లో పదుల సంఖ్యలో విద్యార్థులు గాయపడినా ఎన్‌సిఆర్‌బి రికార్డుల్లో కేవలం ఇద్దరేనని చూపించారు. ఈ క్రమంలో ఆందోళనల సమయంలో పోలీసుల తీరును విమర్శించే వారు, వాటిని ఎలా కంట్రోల్ చేయాలో చెప్పాల్సి ఉంది. పోలీసులకు సరైన దిశానిర్దేశం చేయాలి.

# విద్యార్థుల ముసుగులో అసాంఘీకశక్తుల దాడి

### మీ నిరసనలు సరే..మా సంగతేంటి?

### దాడిలో గాయపడ్డ పోలీస్ కుటుంబాల ఆందోళన

### తమకు న్యాయం చేయాలని పలువురు డిమాండ్

న్యూఢిల్లీ,జులై31: జంతర్‌మంతర్ వద్ద ఇటీవల జరిగిన నిరసనల సందర్భంగా గాయపడిన ఢిల్లీ పోలీసు సిబ్బంది కుటుంబాలు న్యాయం కోసం డిమాండ్ చేశాయి. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై ఆందోళనకారులు.. రాళ్లురువ్వడం సహా చెప్పులతో దాడి చేశారని ఆరోపిస్తూ శుక్రవారం మీడియా ఎదుట బాధిత కుటుంబ సభ్యులు వాపోయారు. దేశ రాజధాని దిల్లీలో జరిగిన విద్యార్థుల ఆందోళనల సమయంలో ఎంతో మంది పోలీసులు గాయపడినా.. వారి గురించి ప్రజలకు పట్టట్లేదని ఆయా కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశాయి. ఈ నిరసనల్లో గాయపడిన కొంతమంది పోలీసుల కుటుంబసభ్యులు శుక్రవారం మీడియా ముందుకొచ్చారు. నాటి సంఘటనలను గుర్తుచేసుకుంటూ తమకు కూడా న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గాయపడిన ఓ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏసీపీ) కుమారుడు మాట్లాడుతూ తన తండ్రి ఎదుర్కొన్న పరిస్థితిని వివరిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. 'మా నాన్న యూనిఫాం రక్తంతో తడిసిపోయింది' అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆందోళనల సమయంలో ఆయన తలకు తీవ్ర గాయమైందని, నాలుగు కుట్లు కూడా పడినట్టు చెప్పుకొచ్చారు. తన తండ్రిని ఆ పరిస్థితుల్లో చూసి తీవ్ర భయాందోళనకు గురయ్యానని వాపోయారు. నిరసనల సమయంలో గుంపులో కొందరు అసాంఘిక శక్తులు కలిసిపోయి మూకుమ్మడిగా రాళ్ల దాడికి దిగారని తన తండ్రి చెప్పినట్లు కుమారుడు వివరించారు. పోలీసులు స్పందించే అవకాశం లేకుండా వరుస దాడులు జరిగాయని కుటుంబ సభ్యులు ఆరోపించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది.. నిరసనకారుల దాడులకు గురయ్యారని, గాయపడిన వారికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ప్రజల రక్షణ కోసం పనిచేసే పోలీసులపై దాడులను సహించరాదని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నేను దిల్లీ యూనివర్సిటీలో చదువుతున్నా. మా నాన్న 15 ఏళ్ల పాటు నేవీలో మెరైన్ కమాండోగా సేవలందించారు. ఇప్పుడు దిల్లీ పోలీసు విభాగంలో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. విద్యార్థుల ఆందోళనల సమయంలో నాన్న ప్రధాన వేదిక అయిన జంతర్ మంతర్ వద్ద విధులు నిర్వహించారు. ప్రతి రాత్రి ఇంటికి వచ్చిన తర్వాత.. నిరసనల గురించి మాకు చెప్పేవారు. విద్యార్థుల ముసుగులో కొంతమంది సంఘ విద్రోహ శక్తులు ఆందోళనల్లో చేరారని అన్నారు. ఆందోళనల సమయంలో మా నాన్నను కొంతమంది లాగి.. మూక దాడికి యత్నించారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆయనను ఆసుపత్రికి తరలించారు. దాదాపు నాలుగు గంటల పాటు నాన్న స్పృహలో లేరు. ఇంటికి తీసుకొచ్చేటప్పుడు ఆయన యూనిఫామ్ అంతా రక్తంతో తడిసిపోయింది. అలాంటి రోజు మా జీవితంలో ఎన్నడూ చూడలేదు. ఈ ఘటన తర్వాత నేను సోషల్ మీడియా తెరవగా.. మా నాన్ననే నేరస్థుడిగా నిందిస్తున్నారు. ఆయనపై దాడి చేసిన వారే.. న్యాయం కావాలంటూ సుప్రీంకోర్టు ను ఆశ్రయించారు. అప్పుడే నిర్ణయించుకున్నా.. మాకూ న్యాయం జరగాల్సిందే. అందుకే గాయపడిన పోలీసుల కుటుంబాలతో కలిసి సుప్రీంలో పిటిషన్ వేశాం అని ఓ ఎస్సై కుమార్తె మీడియా ముందు తన ఆవేదనను పంచుకున్నారు. నా భర్త దిల్లీ పోలీసు విభాగంలో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్. 33 ఏళ్లుగా పోలీసు శాఖలో ఉన్నారు. ఆందోళనల సమయంలో ఆయనపై కొంతమంది దాడికి పాల్పడ్డారు. రాళ్లు, చెప్పులు.. ఏది దొరికితే దాంతో కొట్టారని ఆయన చెప్పారు. రాళ్ల దాడికి ఆయన పెట్టుకున్న హెల్మెట్ విరిగిపోయింది. ఈ నిరసనల తర్వాత ఎక్కడ చూసినా.. ఆందోళనకారులను పోలీసులు కొట్టారనే వార్తలే కన్పిస్తున్నాయి. కానీ, నాణెలినికి మరోవైపు కూడా ఉంది. దాన్ని ఎవరూ పట్టించుకోవట్లేదు. ప్రజల కోసం సేవలందిస్తున్న వారి ఆవేదనను దేశమంతా వినాలని ఓ అసిస్టెంట్ ఎస్సై భార్య సీమా భావోద్వేగానికి గురయ్యారు. మా తాత బీఎస్ఎఫ్‌లో పని చేశారు. 1971 యుద్ధంలో పాల్గొన్నారు. ఆయన స్ఫూర్తితోనే నాన్న పోలీసు శాఖలో చేరి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆందోళనల సమయంలో బారికేడ్ల వద్ద విధులు నిర్వహిం చారు. ఉన్నట్టుండి తమపై ఆందోళనకారులు రాళ్లు విసిరారని నాన్న చెప్పారు. సీనియర్ అధికారులను రక్షించే క్రమంలో ఆయన తలకు తీవ్ర గాయమైంది. నాలుగు కుట్లు పడ్డాయ్. నేనూ విద్యార్థినే. విద్యార్థుల పట్ల నాన్న ఎప్పుడూ దురుసుగా ప్రవర్తించరు. ఈ నిరసనల్లో రౌడీలు, సంఘ విద్రోహ శక్తులు ఉన్నారని మరో పోలీసు కుమారుడు మీడియాకు తెలిపారు.

# ప్రధాని మోడీ వీడియో మార్ఫింగ్

### మెటాపై సైబర్ క్రైమ్ పోలీసుల కేసు

### పులువురు సోషల్ మీడియా యూజర్లపైనా కేసు

హైదరాబాద్:భారత ప్రభుత్వం, ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం 'మెటా' మధ్య కొనసాగుతున్న వివాదం మరింత ముదిరింది. కేంద్ర మంత్రిత్వ శాఖ గురువారం మెటాకు మరోసారి నోటీసులు జారీ చేయగా, తాజాగా హైదరాబాద్ పోలీసులు కూడా రంగంలోకి దిగారు. మెటా ఇండియా హెడ్ అరుణ్ శ్రీనివాస్‌తో పాటు పలువురు సోషల్ మీడియా యూజర్లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీకి సంబంధించిన ఓ వీడియోను ఎఐ సాంకేతికతతో మార్ఫింగ్ చేసి, సోషల్ మీడియాలో వ్యాప్తి చేసినట్లు ఆరోపణలు రావడంతో ఈ చర్యలు తీసుకున్నారు.సీజేపీ నిరసన సమయంలో ప్రధాని మోడీ షేర్ చేసిన వీడియోను కొందరు ఎఐ సహాయంతో ఎడిట్ చేసి, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేశారని పోలీసులు తెలిపారు. మెటా యాజమాన్యంలోని ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో ఈ మార్ఫింగ్ వీడియోలు వైరల్ అయినట్లు విచారణలో తేలింది.

# పేకాట ఆడితే కఠిన చర్యలే : ఎస్ఐ సాంబమూర్తి

### పోలీసుల ఆకస్మిక దాడిలో ఏడుగురు పట్టివేత

### నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు

### జూదం, గంజాయి, గుడుంబాపై ప్రత్యేక నిఘా

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట స్థావరంపై పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించి, పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.14,050 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. పోలీసుల కథనం ప్రకారం.. మహదేవ్‌పూర్ లోకల్ ప్రాంతంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం అందడంతో ఎస్ఐ ఎం. సాంబమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దాడి నిర్వహించింది. ఈ దాడిలో పేకాట ఆడుతూ పట్టుబడిన ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద ఉన్న రూ.14,050 నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా మహదేవ్‌పూర్ ఎస్ఐ ఎం. సాంబమూర్తి మాట్లాడుతూ, పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు సమాజంలో నేరాలకు దారితీస్తాయని పేర్కొన్నారు. అలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట, గంజాయి విక్రయాలు, గుడుంబా తయారీ, జూదం, కోడిపందేలు, బెట్టింగ్



లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించేందుకు 8712658116 నంబర్‌కు లేదా అత్యవసర సేవల 112 లేదా 100 కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. సమాచారం అందించే వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని, ప్రజల సహకారంతో నేరాల నియంత్రణకు మరింత సమర్థవంతంగా చర్యలు చేపడతామని ఎస్ఐ ఎం. సాంబమూర్తి వెల్లడించారు. స్థానిక ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి పోస్టర్‌ను విడుదల చేసిన బీజేపీ పరిగి అసెంబ్లీ ఇన్‌చార్జ్ మారుతి కిరణ్ బూనేటి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:విద్యార్థులపై పెరుగుతున్న విద్యా ఫీజుల భారం, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) తెలంగాణ చేపట్టిన “ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి” కార్యక్రమంలో భాగంగా రూపొందించిన పోస్టర్‌ను బీజేపీ పరిగి అసెంబ్లీ ఇన్‌చార్జ్ శ్రీ మారుతి కిరణ్ బూనేటి శుక్రవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్రంలోని వేలాది మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయడంతో పాటు విద్యా ఫీజుల నియంత్రణపై స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే విద్యార్థులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని, బీజేవైఎం చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ, బీజేవైఎం నిరంతరం పోరాటం చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ, సర్ పరిగి అసెంబ్లీ



ఇన్‌చార్జ్ గేరింటి కేశవులు గారు, బీజేపీ సీనియర్ నాయకులు దోమ రమేష్ కుమార్,నస్కల్ వెంకటయ్య, శ్రీనివాస్,శ్యాంసుందర్, బీజేవైఎం పరిగి పట్టణ అధ్యక్షులు సాయికుమార్, బీజేవైఎం నాయకులు అనిల్ కుమార్,మనోహర్ గౌడ్,వివేకానంద, బీజేవైఎం నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తల పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సమ సమాజ నిర్మాణమే ఎమ్మార్పీఎస్ ధ్యేయం..!!

## మూడు గ్రామాల్లో నూతన కమిటీల నియామకం

## మందకృష్ణ మాదిగ ఆదేశాలతో కమిటీల పునర్నిర్మాణం

## వివక్షలేని సమాజ నిర్మాణానికి కృషి

## సామాజిక న్యాయమే లక్ష్యమన్న బెల్లంపల్లి సురేష్



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని పలు గ్రామాల్లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) గ్రామ కమిటీల పునర్నిర్మాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో సంస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో నాస్తూర్‌పల్లి, ఒడిపిలవంచ, గుమ్మలపల్లి గ్రామాల్లో నూతన గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ కాటారం మండల ఇన్‌చార్జి బెల్లంపల్లి సురేష్ నాయకత్వం వహించారు. ముందుగా నాస్తూర్‌పల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో గ్రామ శాఖ గౌరవ అధ్యక్షుడిగా శనిగరపు విష్ణు, అధ్యక్షుడిగా గద్దల చక్రపాణి, ఉపాధ్యక్షుడిగా మేరిజాల సత్యం, కార్యదర్శిగా మేరిజాల వెంకయ్య, ప్రధాన కార్యదర్శిగా మెరుగు రాజయ్య, కోశాధికారిగా రామిల్ల మల్లయ్య, ప్రచార కార్యదర్శిగా మేరిజాల శంకరయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని పెద్దలు, యువకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు సమక్షంలో నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించింది. అనంతరం ఒడిపిలవంచ గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడిగా వావిళ్ల సుధాకర్, ఉపాధ్యక్షుడిగా వావిళ్ల రాజేష్, కార్యదర్శిగా పురుషోత్తం రాజబాబు, ప్రధాన కార్యదర్శిగా కోర్ళ్ల సాయికుమార్, ప్రచార కార్యదర్శిగా వావిళ్ల వరుణ్‌లను గ్రామ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ స్థాయిలో ఎమ్మార్పీఎస్ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నూతన కమిటీ సభ్యులు సంకల్పం వ్యక్తం చేశారు. గుమ్మలపల్లి గ్రామంలో గౌరవ అధ్యక్షుడిగా కొండేటి బాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడిగా మంతెన రాములు, ఉపాధ్యక్షుడిగా ఆత్కూరి శ్రావణ్, కార్యదర్శిగా తోకల రంజిత్, ప్రధాన కార్యదర్శిగా కొలుగూరి కళ్యాణ్, కోశాధికారిగా కొండేటి విష్ణులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ సభ్యులను గ్రామ ప్రజలు, ఎమ్మార్పీఎస్ నాయకులు అభినందిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ కాటారం మండల ఇన్‌చార్జి బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో సంస్థను మరింత పటిష్టం చేయడమే ఈ కమిటీల పునర్నిర్మాణం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మాదిగలతో పాటు అన్ని అణగారిన, బడుగు, బలహీన వర్గాల హక్కుల సాధన కోసం ఎమ్మార్పీఎస్ నిరంతరం ఉద్యమిస్తోందని అన్నారు. సమాజంలో కొనసాగుతున్న సామాజిక అసమానతలు, వివక్ష, అన్యాయాల నిర్మూలన కోసం గ్రామ స్థాయిలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గౌరవ మందకృష్ణ మాదిగ సూచించిన దిశగా గ్రామ గ్రామాన సంస్థను బలోపేతం చేస్తూ సామాజిక ఉద్యమాలను మరింత ఉధృతం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి పేద, బడుగు, బలహీన వర్గాలకు అందేలా కృషి చేయడం, యువతను ఉద్యమంలో భాగస్వామ్యం చేయడం, సామాజిక న్యాయం కోసం నిరంతర పోరాటం కొనసాగించడం తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కాటారం మండలంలోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీలను ఏర్పాటు చేసి సంస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తామని, గ్రామ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. "సమ సమాజ నిర్మాణం, వివక్షలేని సమాజ స్థాపన, అణగారిన వర్గాలకు న్యాయం సాధించడమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం" అని బెల్లంపల్లి సురేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, యువజన ప్రతినిధులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. గ్రామ స్థాయిలో సంస్థను మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని నూతన కమిటీ సభ్యులకు సూచించారు.


# రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్ లో జిల్లా నిరుద్యోగులకు అన్యాయం : ఏ ఐ వై ఎఫ్




**ఆత్మకూరు(ఎం),జూలై31/క్రైమ్ మిర్రర్:** అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆత్మకూరు(ఎం)మండల నిర్మాణ మహాసభ శుక్రవారం రోజు అల్లంశెట్టి వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్ పేరబోయిన మహేందర్ మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి పోలీసు రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ లో కోడ్ నెంబర్ 21 సివిల్ కానిస్టేబుల్ మరియు కోడ్ నెంబర్ 22 ఏఆర్ కానిస్టేబుల్ జాబితాలో యాదాద్రి భువనగిరి జిల్లా లేకపోవడంవల్ల జిల్లాకు సంబంధించిన నిరుద్యోగుల్లో ఆందోళన మొదలైంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 317 జీవో ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా, రాచకొండ పరిధిలో నల్గొండ సూర్యాపేట ఇతర జిల్లాలకు చెందిన పలువురు కానిస్టేబుళ్లు యాదాద్రి జిల్లాలో విధులకు కేటాయించబడ్డారు. ఈ కేటాయింపు పారదర్శకంగా జరగలేదన్నారు. అనంతరం ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించి యాదాద్రి భువనగిరి జిల్లాను రాచకొండ కమిషనరేట్ పరిధి నుండి వేరు చేసినప్పటికీ ఇతర జిల్లాలకు చెందిన కానిస్టేబుల్లను వారు సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేయకపోవడం వల్ల నల్లగొండ సూర్యపేట జిల్లాలో గణనీయమైన ఖాళీలు ఏర్పడ్డాయి కానీ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన నిరుద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. వెంటనే ఇతర జిల్లాల నుంచి వచ్చిన కానిస్టేబుళ్లను సంబంధిత స్థానిక కేడర్లకు బదిలీ చేసి వాస్తవిక ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ వెయ్యాలని ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 8 9 10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభలు, యువజన ప్రదర్శనను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎండి అంజద్, ఉపాధ్యక్షులుగా భాష బోయిన నరేందర్, ప్రధాన కార్యదర్శిగా అల్లంశెట్టి వెంకటేష్,సహాయ కార్యదర్శిగా శ్రీరామోజు నవీన్, తాళ్లపల్లి కోశాధికారిగా మద్రిపల్లి సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు,మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి నహీం, సిపిఐ పట్టణ కార్యదర్శి మజ్జిగ నరసయ్య, దామోదర్ రెడ్డి, సోహేల్, మల్లేష్, గణేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


## క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు కంటెంట్ రైటర్లు కావలెను

**సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం**



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

**9393929595**


# వెలుగుమట్ల ఇల్లు కూల్చివేత నిరసిస్తూ... నేడు అంబేద్కర్ మనవడు ఖమ్మం రాక




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** కేతవరపు కృష్ణారావు అధ్యక్షతన ఆగస్టు 1న జరగబోవు నిరసన ర్యాలీ సందర్భంగా ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ ఎస్సీ , ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పొడకండి రాంబాబు మాట్లాడుతూ వెలుగుమట్ల పేద ప్రజల ఇల్లు కూల్చడం దుర్మార్గపు చర్య దాని ఖండిస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ విశారదన్ మహారాజ్ నేతృత్వంలో మహా ధర్నా అమర నిరాహార దీక్షల ఫలితంగా వెలుగుమట్లలోనే ప్రభుత్వం 311 మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం మిగతా 500 మందికి ఆయా కారణాల చేత వారికి ఇవ్వకపోవడం వారికి ఇవ్వాలని జరిగిన సుదీర్ఘ పోరాట ఫలితంగా వారికి కూడా ఇస్తామని ముందుకు రావడం కానీ వెలుగుమటలు కాకుండా వేరే ప్రాంతంలో ఇవ్వటాన్ని నిరసిస్తూ వెలుగుమట్లలోనే వారికి కూడా ఇల్లు ఇవ్వాలని ఆగస్టు ఒకటి మధ్యాహ్నం 12 గంటలకు జడ్పీ సెంటర్ వరకు వెలుగుమట్ల బాధితులతో భారీ నిరసన ర్యాలీని నిర్వహిస్తున్నాము అని అన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనవడు భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్ , మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ , బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్ మరియు ఎందరో ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు కనుక ప్రజాతంత్ర అభ్యుదయ మానవతావాదులు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు . బాధితురాలు సుమలత మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే వెలుగుమట్లలో ఇల్లు ప్రకటించకపోతే రాహుల్ గాంధీ ఇల్లు ముట్టడి చేస్తామని ఆమె అన్నారు . ఈ కార్యక్రమంలో వెలుగుమట్ల బాధితులు వట్టే ఉదయ్ ఎండీ అమిత్ మట్ట నవ్య మౌనిక పోలూరి రాము శివరాత్రి కృష్ణ బుజ్జి నరసింహారావు హసీనా డి. రాము వేముల కోటేశ్వరరావు ఖదీర్ పాషా తదిరులు పాల్గొన్నారు


క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 1-8-2026



# బాలాపూర్ టీయూడబ్ల్యూజే సంయుక్త కార్యదర్శులుగా రాంబాబు, శ్రీనివాస్




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బాలాపూర్ మండలం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా కే.మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జయంత్, సంయుక్త కార్యదర్శులుగా బొల్లంపల్లి రాంబాబు, శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంయుక్త కార్యదర్శులు రాంబాబు, శ్రీనివాస్ మాట్లాడుతూ బాలాపూర్ మండలం నూతన కమిటీ సంయుక్త కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న మీడియా మిత్రులకు, అందుకు సహాయ సకారాలు అందించిన జర్నలిస్టులకు, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెబుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర, జిల్లా నాయకత్వం సూచనలు, సలహాల మేరకు మండల కమిటీ సభ్యులతో కలిసి స్థానికంగా నెలకొన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటం చేస్తానన్నారు.

# తిమ్మాపురం-సర్వపల్లి రోడ్డులో కంపచెట్ల తొలగించి గుంతలమయమైన రోడ్డును మట్టితో పూడ్చే కార్యక్రమం

### ప్రారంభించిన సర్పంచ్ కొసన లక్ష్మికిష్టయ్య




**ఆత్మకూరు(ఎం),జూలై31/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం రోజు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తిమ్మాపురం నుంచి సర్వపల్లి రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించి గుంతలమయమైన మట్టిరోడ్డుకు మట్టిని తరలించి గుంతలు పూడ్చటం జరుగుతుంది. ఈసందర్భంగా సర్పంచ్ కొసన లక్ష్మికిష్టయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ల సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినామని అన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడుతున్న ప్రజాప్రభుత్వంలో గ్రామ అభివృద్ధి పనులలో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణం, మహిళా బిల్డింగ్ నిర్మాణం,ఇంకుడు గుంతల నిర్మాణం, ఫారంపాండ్,నీటినిల్వకుంటలు,పండ్ల తోటల పెంపకం, వనమహోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎల్ నినో ప్రభావం వల్ల వ్యవసాయ దారులు నష్టపోకుండా నీటిని ఎద్దడిని తట్టుకోగల పంటలైన ఆరుతడి పంటలపైన అవగాహన కల్పిస్తున్నది ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొసన లక్ష్మికిష్టయ్య, ఉపసర్పంచు బట్టు మహేష్, వార్డుమెంబర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


# కూరెళ్ల రైతు వేదికలో ఎల్ నినో ప్రభావం తట్టుకునే పంటలపై అవగాహన

**ఆత్మకూరు(ఎం),జూలై31/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో శుక్రవారం రోజు రైతు వేదిక వద్ద ఎల్ ని నో ప్రభావం ప్రభావాన్ని తట్టుకునే మెట్ట పంటలు కంది పెసర ఆముదం జొన్నలు సజ్జలు కూరగాయలు ఆయిల్ ఫామ్ మొదలగు ప్రత్యామ్నాయ పంటలను వేసుకోవాల్సిందిగా రైతులకు అవగాహన కలిపించి మెట్టపంటలు వేసుకోవాలని కోరడం జరిగింది. ఈ సమావేశానికి మండల హార్టికల్చర్ ఆఫీసర్ స్రవంతి, గ్రామ ఉప సర్పంచ్, పిఏసిఎస్ డైరెక్టర్,ప్రజా ప్రతినిధులు, ఏఈఓ క్రాంతి కుమార్,ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్, రైతులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కురుమ కార్పొరేషన్ ఏర్పాటుపై కీలక చర్చ

**ఆత్మకూరు(ఎం),జూలై31/క్రైమ్ మిర్రర్:** హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,కురుమ సంఘం రాష్ట్ర చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాలువాతో ఘనంగా సన్మానం చేసి, కురుమ సామాజిక వర్గానికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా రాష్ట్రంలో కురుమ కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లగా ఆగస్టు 15వ తేదీలోపు కురుమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. ఈ నిర్ణయం కురుమ సామాజిక వర్గం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఆకాంక్షకు నెరవేర్పుగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ పట్ల కురుమ సమాజంలో ఆనందం వ్యక్తమవుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యావత్ కురుమ కులస్తుల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విప్ బీర్ల



అయిలయ్య,కురుమ సంఘం రాష్ట్ర చైర్మన్ ఎగ్గే మల్లేశం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కురుమల సంక్షేమం, సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా ఆ వర్గానికి మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేరువయ్యే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## వేతన శ్రేణి(పేస్కేల్)కోసం విబి జీ రామ్ జీ ఉద్యోగుల పెన్‌డౌన్ మరియు షట్‌డౌన్ నిరసన

**ఆత్మకూరు(ఎం),జూలై 31/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం విబిజీ రామ్ జీ కింద పనిచేస్తున్న (ఎఫ్.టీ.ఈ కలిగిన ఏపీఓలు, ఈసీలు, టీఏలు, కంప్యూటర్ అపరేటర్లు) ఉద్యోగులకు తగిన వేతన శ్రేణి (పేస్కేల్) మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర విబి జీ రామ్ జీ(ఎఫ్.టీ. ఈ కలిగిన ఏపీఓలు, ఈసీలు, టీఏలు,కంప్యూటర్ అపరేటర్లు)జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం రోజు నుంచి ఉద్యోగులు పెన్‌డౌన్ మరియు షట్‌డౌన్ నిరసన కార్యక్రమాన్ని చేపట్టటం జరిగింది. విబి జీ రామ్ జీ కార్యక్రమాల అమలులో ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తూ, గ్రామీణాభివృద్ధి మరియు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో నిరంతరం సేవలందిస్తున్నప్పటికీ, తమకు తగిన వేతన శ్రేణి(పే స్కేల్) లేకపోవడం వల్ల ఉద్యోగులు ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే విబి జీ రామ్ జీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌ను పరిశీలించి, తగిన పేస్కేల్ మంజూరు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించే వరకు శాంతియుతంగా తమ నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తామని జేఏసీ నాయకులు మరియు ఉద్యోగులు స్పష్టం చేశారు.మా సేవలకు గుర్తింపు కావాలి మా హక్కుగా పేస్కేల్ కావాలి అని మండల కేంద్రంలోని విబిజీ రామ్ జీ కార్యాలయం ముందు(ఎఫ్ టీ ఈ ఉద్యోగులు)ఏపీఓ రమేష్, టీఏలు మల్లేష్, యాదిరెడ్డి, శ్రీశైలం, నిర్మల, కంప్యూటర్ అపరేటర్లు శ్రావణ్ కుమార్, మజీద్ లు నిరసన వ్యక్తం చేశారు.

## అర్హులందరూ వెంటనే ఓటు నమోదు చేసుకోవాలి: చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జీహెచ్ఎంసీ బడంగ్ పేట్ డివిజన్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి నేరుగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల నమోదు ప్రక్రియ జరుగుతున్న తీరును పరిశీలించి, సిబ్బందికి మరియు పార్టీ శ్రేణులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి ఇవ్వనివారు లేదా నమోదు చేసుకోనివారు తక్షణమే అప్రమత్తం కావాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ వెంటనే సంబంధిత బీఎల్ఏ లేదా బీఎల్ఓలను సంప్రదించి తమ వివరాలను నమోదు చేసుకోవడంతో పాటు ఆన్‌లైన్‌లో కూడా ప్రక్రియ పూర్తయ్యేలా చూసుకోవాలని పిలుపునిచ్చారు. మన భవిష్యత్తును నిర్ణయించే ఆ హక్కును కోల్పోతే, మన బాధ్యతను మనమే నిర్లక్ష్యం చేసినట్లు అవుతుందని ఆమె స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును పదిలపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బడంగ్ పేట్ డివిజన్ పరిశీలకులు ప్రశాంత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బంగారి అశోక్, మాజీ అధ్యక్షులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వాటర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న డొమినిక్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి డొమినిక్ భౌతికకాయానికి నివాళులు అర్పించారు (బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

# అంతర్రాష్ట్ర నేరగాడు 'షూటర్ ఇర్ఫాన్' అరెస్ట్

## దోపిడీ కేసులో న్యాయస్థానం రిమాండ్‌కు తరలింపు



**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన దోపిడీ కేసులో నిందితుడు, అంతర్రాష్ట్ర నేరగాడిగా గుర్తింపు పొందిన షేక్ ఇర్ఫాన్ అహ్మద్ అలియాస్ 'షూటర్ ఇర్ఫాన్'ను నార్సింగి పోలీసులు అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. పోలీసుల వివరాల ప్రకారం.. జులై 6 రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో షేక్ ఇర్ఫాన్ అహ్మద్ తన సహచరులు చేతన్, అల్తాన్ హుస్సేన్, సోహెల్, మహ్మద్ సమీర్‌లతో కలిసి హిమాయత్ సాగర్ రోడ్డులోని టీజీపీఏ రోటరీ సమీపంలో ఒంటరిగా వెళ్తున్న వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని దోపిడీలకు ప్రణాళిక రచించారు. ఇద్దరు బాధితులను ద్విచక్ర వాహనాలపై బలవంతంగా తీసుకెళ్లి బ్రాడ్‌వే హోటల్ వెనుక ఉన్న నిర్మానుష్య ప్రాంతానికి తరలించి కత్తులతో బెదిరించి వారి వద్ద నుంచి రూ.1,050 నగదు, రెండు పవర్ బ్యాంకులు దోచుకున్నారు. అనంతరం ఆన్‌లైన్ నగదు బదిలీ ద్వారా మరో రూ.10,000 బలవంతంగా బదిలీ చేయించుకున్నట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తులో భాగంగా విశ్వసనీయ సమాచారం ఆధారంగా జులై 30న ప్రధాన నిందితుడు షేక్ ఇర్ఫాన్ అహ్మద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో షేక్ ఇర్ఫాన్ అహ్మద్ తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో దోపిడీలు, దొంగతనాలు, హత్యాయత్నాలు, ఇళ్లలో చోరీలు, బెదిరింపులు, బలవంతపు వసూళ్లు తదితర తీవ్రమైన నేరాలకు సంబంధించిన మొత్తం 41 కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు వెల్లడైంది. వివిధ న్యాయస్థానాల్లో అతనిపై 13 బెయిల్ లభించని అరెస్టు వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. పునరావృతంగా తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్న నేపథ్యంలో భారతీయ న్యాయ సంహితలోని పునరావృత నేరస్థులకు సంబంధించిన నిబంధనలను కూడా అతనిపై ప్రయోగించినట్లు తెలిపారు. నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసు దర్యాప్తును సైబరాబాద్ పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి జోన్ పోలీసు అధికారుల పర్యవేక్షణలో నార్సింగి పోలీసు బృందం చేపట్టింది. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, రాత్రి వేళల్లో ఒంటరిగా ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా నేర కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసు అత్యవసర సేవలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. దోపిడీ, అపహరణ, బలవంతపు వసూళ్లు వంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# టైరు పేలడంతో చెట్టును ఢీకొన్న మర్రిగూడ అంబులెన్స్

### ఇద్దరికి గాయాలు..తృటిలో తప్పిన పెను ప్రమాదం



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండల పరిధిలో గురువారం రాత్రి, మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన, అంబులెన్స్‌కు ప్రమాదం చోటుచేసుకుంది. మాల్ నుండి మర్రిగూడ వస్తున్న సమయంలో ఒక్కసారిగా, అంబులెన్స్ ముందు టైరు పేలిపోవడంతో నియంత్రణ తప్పి, దీనితో రోడ్డుపక్కనే ఉన్న చెట్టును అంబులెన్స్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న స్థానికులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను సురక్షితంగా బయటకు తీసి చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన సమయంలో అంబులెన్స్‌లో రోగి లేనందున, పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ప్రమాదంలో అంబులెన్స్ ముందు భాగం పూర్తిగా దెబ్బతిన్నది. టైరు పేలడమే ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు..పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

## తప్పిపోయిన తల్లి, కుమారుడి కోసం పోలీసుల గాలింపు





**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 31:** పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్నాపూర్ గ్రామానికి చెందిన ధనలక్ష్మి (42) తన కుమారుడు తనిష్‌తో కలిసి ఈ నెల 16న మధ్యాహ్నం ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఆమె భర్త సింహాద్రి జగన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఇన్‌స్పెక్టర్ రవీందర్ వెల్లడించారు. తప్పిపోయిన మహిళ, బాలుడి ఆచూకీ కోసం ప్రత్యేక పోలీసు బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. వారి ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పటాన్‌చెరు పోలీసులను సంప్రదించి సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

బి జే వై ఎం, రంగారెడ్డి జిల్లా అర్బన్ నాయకులు పారంద్ద సాయి



క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్, జూలై 31: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిర్వహిస్తున్న లి'ఫీజుల బకాయి--బీజేపీ లడాయి'లి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హయత్‌నగర్ పరిధిలోని మన్సూరాబాద్ డివిజన్‌లో పలు ప్రైవేట్ జూనియర్, డిగ్రీ, బీటెక్ కళాశాలల్లో విద్యార్థుల సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోలాం యశ్పాల్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అర్బన్ నాయకులు పారంద సాయి, జయ తేజ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యశ్పాల్ గౌడ్ మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా విద్యార్థులకు అందాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకుండా సుమారు రూ.15 వేల కోట్ల మేర బకాయిలను పెండింగ్‌లో ఉంచాయని ఆరోపించారు. దీంతో రాష్ట్రంలోని సుమారు 40 లక్షల మంది విద్యార్థులు, వారి పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా పెండింగ్‌లో ఉన్న నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు నక్క రాజేష్ గౌడ్, ప్రమోద్ రెడ్డి, బీజేవైఎం హయత్‌నగర్, మన్సూరాబాద్ డివిజన్ నాయకులు ఎర్ర ప్రేమ, పాండాల అభిలాష్ గౌడ్, విష్ణుచారి, బుల్లెట్ సాయి యాదవ్, చరణ్‌తో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష,రూ.5 వేల జరిమానా

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ జూలై 31 న్యూస్:** రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ పెద్దపల్లి పోక్సో ప్రత్యేక న్యాయస్థానం తీర్పు వెలువరించింది.

**నిందితుడి వివరాలు:**

ఎం.డీ.రహీంపాషా, తండ్రి -కాజ మియా, 36 సంవత్సరాలు, శివరాంనగర్,పన్నూర్ గ్రామం,రామగిరి మండలం,పెద్దపల్లి జిల్లా.

**కేసు వివరాలు:** బాధితురాలి తండ్రి 05-11-2020న తన 14 సంవత్సరాల కుమార్తె ఇంటి నుంచి కనిపించడం లేదని ఫిర్యాదు చేయడంతో రామగిరి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం.138/2020 కింద సెక్షన్ 363 ఐపీసీ ప్రకారం కేసు నమోదు చేశారు.దర్యాప్తు సమయంలో బాధితురాలిని గుర్తించి ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేయగా, నిందితుడు ఎండీ రహీంపాషా ప్రేమ వివాహం పేరుతో మోసపూరితంగా తీసుకెళ్లి ఆమెపై లైంగిక దాడికి పాల్పడినట్లు వెల్లడైంది.దీంతో దర్యాప్తులో సేకరించిన ఆధారాల మేరకు కేసులో సెక్షన్ 366-ఏ, 376(2)(3) ఐపీసీతో



పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 6ను చేర్చి ఆల్టరేషన్ మెమోను న్యాయస్థానంలో సమర్పించారు.అప్పటి ఏసీపీ వి. ఉమేందర్,ఎస్ఐ ఏ. మహేందర్‌లు కేసు దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, న్యాయస్థానం అతడిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించింది. అనంతరం దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేశారు.పెద్దపల్లి పోక్సో ప్రత్యేక న్యాయస్థానంలో కేసు విచారణ జరగగా, న్యాయమూర్తి శ్రీమతి స్వప్నరాణి ఇరుపక్షాల వాదనలు, సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించి నిందితుడు ఎం.డీ.రహీం పాషా పై నేరారోపణలు రుజువయ్యాయని నిర్ధారించి,అతనికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ కేసులో నేరం రుజువై నిందితుడికి శిక్ష పడేలా చేయడంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ డొంకెన రవీందర్, భరోసా లీగల్ కౌన్సిలర్ శ్రీమతి ఎం. సాధ్యారాణి సమర్థవంతంగా కీలక పాత్ర పోషించారు.పెద్దపల్లి డీసీపీ భూక్య రాంరెడ్డి గారు,ఏసీపీ మదుత రమేష్ గారి పర్యవేక్షణలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడంలో సహకరించిన సీఐ బుద్దె స్వామి (మంథని), ఎస్ఐ టీ. శ్రీనివాస్ (రామగిరి), కోర్టు కానిస్టేబుల్ సీడీఓ ఎస్.కె. షాహెబాజ్ (పీసీ-648),లైజన్ ఆఫీసర్ పి. కోటేశ్వరరావు (హెచ్‌సీ-2465)లను రామగుండం పోలీస్ కమిషనర్ మరియు డీఐజీ అంబర్ కిషోర్ ఝా,ఐపీఎస్., అభినందించారు.

# పెద్దపల్లిలో గంజాయి విక్రయదారుడు అరెస్ట్

## 101.26 గ్రాముల ఎండు గంజాయి, మొబైల్ ఫోన్ స్వాధీనం..

## గతంలో దొంగతనాల కేసుల్లో జైలుకు వెళ్లిన నిందితుడు.. పరారీలో మరో వ్యక్తి కోసం గాలింపు



**పెద్దపల్లి, జూలై 31 ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** పెద్దపల్లి పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న యువకుడిని పోలీసులు అరెస్టు చేసి, అతని వద్ద నుంచి 101.26 గ్రాముల ఎండు గంజాయి, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరో వ్యక్తి పరారీలో ఉండగా, అతడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి పట్టణంలోని ముదామి స్ట్రీట్‌కు చెందిన సయ్యద్ సఫియుద్దిన్ అలియాస్ దావుద్ (22) సులభంగా డబ్బు సంపాదించి విలాసవంతమైన జీవితం గడపాలనే ఉద్దేశంతో గతంలో పలు దొంగతనాలకు పాల్పడ్డాడు. 2024లో రామగిరి మండలంలోని ఓ వైన్ షాపులో దొంగతనం చేయడంతో పాటు భువనగిరి, పెద్దపల్లి రైల్వే కాలనీ పరిధిలో కూడా చోరీలకు పాల్పడి, ఆ కేసుల్లో జైలుశిక్ష అనుభవించినట్లు విచారణలో వెల్లడైంది.ప్రస్తుతం ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న నిందితుడు, ఆ ఆదాయం తన అవసరాలకు సరిపోకపోవడంతో అక్రమ మార్గాన్ని ఎంచుకున్నట్లు పోలీసులు తెలిపారు. గత మూడు నెలలుగా కార్తీక్ అనే వ్యక్తి వద్ద నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, పెద్దపల్లి పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో అవసరమైన వారికి అధిక ధరకు విక్రయిస్తున్నట్లు విచారణలో అంగీకరించినట్లు పేర్కొన్నారు.గురువారం ఉదయం తన వద్ద మిగిలి ఉన్న గంజాయిని విక్రయించేందుకు పెద్దపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఉండగా, పెద్దపల్లి టౌన్ ఎస్ఐ కె. నరేష్ తన సిబ్బందితో కలిసి ఉదయం 11.15 గంటలకు నిర్వహించిన పెట్రోలింగ్‌లో నిందితుడు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించాడు. అనుమానాస్పదంగా ప్రవర్తించడంతో వెంటాడి పట్టుకుని తనిఖీ చేయగా, అతని వద్ద నుంచి సుమారు రూ.5 వేల విలువైన 101.26 గ్రాముల ఎండు గంజాయితో పాటు ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో గంజాయి సరఫరా చేసినట్లు భావిస్తున్న కార్తీక్ పరారీలో ఉండగా, అతడిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అరెస్టు చేసిన నిందితుడిని న్యాయమూర్తి ఎదుట హాజరుపరచి రిమాండ్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు.

# గురు పౌర్ణమి వేడుకల్లో రమణ గురుస్వామికి ఘన సన్మానం

## అరుణ్ గురు స్వామి ఆశీస్సులతో భక్తుల సమక్షంలో ఆధ్యాత్మిక వేడుకలు

## స్వామి ఆశీర్వాదం పొందిన శిష్య బృందాలు



**బాలానగర్, జులై 31:(క్రైమ్ మిర్రర్) :** గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆధ్యాత్మిక భక్తి, గురుభక్తి, సంప్రదాయాలకు ప్రతీకగా అత్యంత వైభవంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మాన్యశ్రీ అరుణ్ గురు స్వామి వారి ఆశీస్సులతో రమణ గురు స్వామి వారి స్వగృహంలో, అనంతరం నారాయణ గురు స్వామి వారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో గురు పూజా కార్యక్రమాలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో శిష్యులు, భక్తులు పాల్గొని గురువుల ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ పార్క్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా సాగాయి. బాలానగర్ ఇండస్ట్రియల్ ఏరియాకు చెందిన శిష్య బృందంతో పాటు బీరంగూడ శిష్య బృందం కూడా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. గురువుల పట్ల తమకున్న అపారమైన భక్తిని చాటుతూ రమణ గురు స్వామిని ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు సమర్పించారు. అనంతరం రమణ గురు స్వామి శిష్యులను ఆశీర్వదిస్తూ, గురువు అనుగ్రహం జీవితానికి మార్గదర్శకమని, గురువు చూపిన సన్మార్గంలో నడిచిన వారికే నిజమైన ఆధ్యాత్మిక పరిపూర్ణత లభిస్తుందని పేర్కొన్నారు. గురు సేవ, భక్తి, వినయం, క్రమశిక్షణ ప్రతి శిష్యుడు జీవితంలో అలవరచుకోవాలని సూచించారు.శిష్యులు మాట్లాడుతూ, గురు పౌర్ణమి రోజున గురువులను స్మరించడం భారతీయ సంస్కృతిలో అత్యంత పవిత్రమైన సంప్రదాయమని, గురువు ఆశీస్సులతోనే జీవితంలో విజయాలు, శాంతి, ఆధ్యాత్మిక వికాసం సాధ్యమవుతాయని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా గురు పౌర్ణమి వేడుకలను నిర్వహిస్తూ గురుభక్తిని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఇండస్ట్రియల్ ఏరియా శిష్య బృందం, బీరంగూడ శిష్య బృందం, భక్తులు, శిష్యులు, ఆధ్యాత్మిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని గురువులకు వందనాలు సమర్పించి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం మొత్తం భక్తి, ఆధ్యాత్మికత, గురు మహిమను చాటిచెప్పేలా ఎంతో వైభవంగా జరిగింది.

# ఖిలా వనపర్తి సోలార్ ప్లాంట్‌ను వచ్చే వారం ప్రారంభించాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



## ఎలిగేడులో 15 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలి

## ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు టెండర్ల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి

## ధర్మారం మండలంలోని ఖిలా వనపర్తి సోలార్ ప్లాంట్, ఎలిగేడు మండలంలో ప్రతిపాదిత గోదాం స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, జూలై-31 క్రైమ్ మిర్రర్ :** ధర్మారం మండలంలోని ఖిలా వనపర్తి గ్రామంలో నిర్మాణం పూర్తయిన సోలార్ ప్లాంట్‌ను వచ్చే వారం ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం ధర్మారం మండలంలోని ఖిలా వనపర్తి గ్రామంలో నిర్మాణం పూర్తయిన సోలార్ ప్లాంట్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా ప్లాంట్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లను వెంటనే పూర్తి చేసి వచ్చే వారం ప్లాంట్‌ను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎలిగేడు మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (గ్రాూజూ) ఆధ్వర్యంలో నిర్మించనున్న 15 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంగల గోదాం నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గోదాం నిర్మాణానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. టెండర్ల ప్రక్రియ పూర్తికాగానే నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, నిర్ణీత గడువులో నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఆధునిక నిల్వ సౌకర్యాలు అందుబాటులోకి వచ్చేలా గోదాం నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, పనుల అమలులో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి.సి.ఓ.శ్రీ మాల, ధర్మారం తహసిల్దార్ శ్రీనివాస్, ఎలిగేడు తహసిల్దార్ యాకన్న, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# గడువులోగా ఎస్ఐఆర్ ను సద్వినియోగం చేసుకోండి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** గడువులోగా అర్హులైన ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును సర్ కార్యక్రమం ద్వారా సద్వినియోగం చేసుకోవాలని మీర్పేట్ లోని సత్యం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటరు సవరణ ప్రక్రియ కార్యక్రమంలో పాల్గొన్న డివిజన్ ఇన్చార్జి కే ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సర్ ప్రక్రియల ద్వారా ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా నవీకరించేందుకు చేపట్టిన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ అధికారులు అందించిన ఫారాన్ని పూర్తి వివరాలతో నిర్ణీత గడువులోగా బీఎల్ఓ లోకి అందజేయాలని, అంతేకాకుండా ప్రతి ఓటరు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా చూసుకోవాలని ప్రభాకర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ధరంకార్ కిషోర్, గోగికార్ భాస్కర్, రవీందర్, బిఎల్ఓ లు సరిత, వైశాలి, తరుణ్, జాహ్నవి, ప్రియాంక, అజయ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విశిష్ట సేవలకు ఘన సత్కారం ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారికి ఆత్మీయ వీడ్కోలు



**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్.జులై 31 న్యూస్ :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ) సంజీవయ్యను శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ అనేది సహజమైన ఘట్టమని పేర్కొన్నారు.పోలీస్ శాఖలో ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎన్నో సంవత్సరాల పాటు అంకితభావంతో సేవలందించిన సంజీవయ్య సేవలు ప్రశంసనీయమైనవని కొనియాడారు.ఉద్యోగ విరమణ అనంతరం కూడా మీకు ఎలాంటి అవసరం వచ్చినా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మీరు,మీ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని,మీ పిల్లలు ఉన్నత స్థాయికి ఎదిగి జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ కె. శ్రీనివాస్,ఏఓ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ రమేష్, ఆర్ఐ రమేష్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం,సీసీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# వావిళ్లపల్లి పాఠశాలలో ఖాళీ పోస్టులు భర్తీ చెయ్యాలి

## మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేసిన

## ఎస్ఎఫ్ఐ నాయకుడు జింకల మహేష్




**సంస్థాన్ నారాయణపూరశీ, జూలై 31(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల వావిళ్లపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చాలా రోజుల నుండి ఖాళీగా ఉన్న ప్రైమరీ టీచర్ ఆయా పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకుడు జింకల మహేష్ నారాయణపూర్ మండల విద్యాశాఖ అధికారికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు, ఆయా లేకపోవడం వల్ల విద్యార్థుల బోధన, పాఠశాల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన వివరించారు. సమస్యను సానుకూలంగా పరిశీలించిన ఎంఈఓ సంబంధిత అధికారులతో మాట్లాడి రెండు నుంచి మూడు రోజుల్లో స్పష్టమైన సమాచారం అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల విద్యాభవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని గ్రామస్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

# విద్యార్థుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ఉపేందర్ రావుకు ఘన సన్మానం

## జడ్పీహెచ్ఎస్ గుండాలలో ఉద్యోగ విరమణ వేడుక భావోద్వేగం.. విద్యా సేవలను కొనియాడిన ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 31( క్రైమ్ మిర్రర్):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాలలో ఎస్ఏ (ఇంగ్లిష్) ఉపాధ్యాయుడు కళాశికం ఉపేందర్‌రావు ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ దేవనబోయిన అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపేందర్‌రావు విద్యార్థులకు నాణ్యమైన ఆంగ్ల బోధన అందించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేశారని వక్తలు కొనియాడారు. విద్యార్థులకు వాటర్ బాటిళ్లు, పాఠశాలకు ర్యాక్‌లు, దూర ప్రాంతాల నుంచి వచ్చే పది మంది బాలికలకు సైకిళ్లు అందించడం అభినందనీయమన్నారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకోవడం ఆయన సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు. పిఆర్టియుటిఎస్ మండల అధ్యక్షుడు జంపాల రాజు మాట్లాడుతూ ఎమ్మార్పీ, డిఆర్పి , ఎస్ఆర్పిగా ఉపాధ్యాయులకు మార్గదర్శకత్వం వహించడంతో పాటు పాఠ్యపుస్తకాల



రూపకల్పనలోనూ ఉపేందర్‌రావు చేసిన సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి గొడుగు బాలరాజు, జె.రామకృష్ణ, మండల కార్యదర్శి కూరెల్ల రవి, ఆర్. భాగ్యలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణయ్య, ఝాన్సీ రాణి, రాణి, నిజాం, శిరీష, కవిత, నర్సమ్మ, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, చిత్తరంజన్, సుధాకర్, ఉపేందర్ రావు బంధుమిత్రులు, సిఆర్పి దేవనబోయిన లింగయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్ని ఉపేందర్‌రావును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి చేయూత..

### రామారం ఎంపీపీఎస్కు రూ.17 వేల విలువైన క్యూ ఎల్ఈడి టీవీ అందించిన కల్వల నరేష్

### చిన్నారుల డిజిటల్ విద్యకు అండగా నిలిచిన దాత కల్వల నరేష్

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 31( క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న చిన్నారులకు నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో రామారం గ్రామానికి చెందిన కల్వల నరేష్ తన ఉదారతను చాటుకున్నారు. రామారం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ( ఎంపీపీ ఎస్)లోని ప్రీ-ప్రైమరీ విద్యార్థుల అభ్యాసం కోసం సుమారు రూ.17,000 విలువైన అత్యాధునిక క్యూ ఎల్ఈడి టీవీ ను పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఈ టీవీ ద్వారా చిన్నారులు అక్షరాలు, సంఖ్యలు, రైమ్స్, విద్యా వీడియోలు, చిత్రాలు, యానిమేషన్ పాఠాల ద్వారా సులభంగా నేర్చుకునే అవకాశం లభించనుంది. తెలుగు, ఇంగ్లీష్ ఉచ్చారణ మెరుగుపడటంతో పాటు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెంపొందేందుకు ఇది ఎంతగానో దోహదపడనుంది. పరిశుభ్రత, క్రమశిక్షణ, మంచి అలవాట్లు వంటి విలువలను కూడా ఆకర్షణీయమైన వీడియోల ద్వారా పిల్లలకు బోధించవచ్చని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, గ్రామ ప్రజలు కల్వల నరేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఇలాంటి సేవాభావంతో మరెందరో దాతలు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు. సునీల్ కుమార్, ఎం. సుధాకర్, శ్రావణి, శ్వేత, గ్రామ ఉప సర్పంచ్. ఎలగందుల. నవీన్, కల్వల.నరేష్, చంద్రగిరి. సుధాకర్ వట్టిపల్లి. సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం







**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** బయ్యారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1976-77 విద్యా సంవత్సరం లో పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని హైదరాబాదులోని క్రితుంగా రెస్టారెంట్లో నిన్న ఘనంగా నిర్వహించారు. దాదాపు 50 ఏళ్ల తర్వాత వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన విద్యార్థులు ఒకే చోట చేరి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. ముఖ్యంగా మా క్లాస్మేట్ బుక్కా సత్యనారాయణ సాహిత్యంలో ప్రముఖ పాత్ర పోషిస్తూ రెండు తెలుగు రాష్ట్రాలలో సాహిత్య సేవలను కొనసాగిస్తున్న సందర్భంలో వారికి న్యూఢిల్లీలో డాక్టరేట్ ప్రధానం హైదరాబాదులో నంది అవార్డు ప్రధానం.వికాస వేదిక సాహిత్య సంస్థ రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా తెలంగాణ ఉద్యమకారుడిగా ఎన్నో సంఘాలకు సేవలు అందిస్తూ ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులచే పురస్కారాలు జాతీయ అంతర్జాతీయ పురస్కారాలు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులు మాజీ గవర్నర్లు జిల్లా కలెక్టర్లు వివిధ ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా సుమారు 60 పురస్కారాలు అందుకున్న సందర్భంగా ఇంకనూ సామాజిక సేవలు అన్నదానాలు కరోనా సమయములో బాధితులకు సేవలు పేదవారికి తోచినంత సహాయం తోటి కవులకు పుస్తకాల ముద్రణలో సహాయ సహకారాలు ఎన్నో ఘనమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా వారిని దంపతులతో ఘనంగా ఈ ఆత్మీయ సమ్మేళనంలో సత్కరించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో బొందలపాటి రవికుమార్ జన్మదిన సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొల్లా మన్మధరావు ఎర్ర నాగేశ్వరరావు మట్టి వెంకటేశ్వర్లు ఆర్ వీరభద్రం ఎండి యూసఫ్ యలమర్తి వెంకటేశ్వర్లు బుక్కా సత్యనారాయణ మొగిలిచర్ల వెంకటేశ్వర్లు జి వీరభద్రం వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు ఎన్ ప్రసాద్ ఎస్ వెంకటేశ్వరరావు కాజా రమణ తాటికొండ లీల ఎం పద్మప్రియ పద్మజ వాసిరెడ్డి సులోచన నున్న పావని పుట్టగుంట సత్యనారాయణ వేములపల్లి స్వరూప మా తర్వాత బ్యాచ్ పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమమే లక్ష్యం: జీఎం ఎన్. రాధాకృష్ణ

### ఏఐటీయూసీతో 20వ స్ట్రక్చర్ మీటింగ్..

### సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు



**మందమర్రి,జూలై 31 (క్రైమ్ మిర్రర్):** సింగరేణి కార్మికుల సంక్షేమంతో పాటు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కార్మిక సంఘాల సహకారం కీలకమని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీతో 20వ స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించారు. సమావేశానికి జీఎం ఎన్. రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. సమావేశంలో గత సమావేశంలో చర్చించిన అంశాల అమలు పురోగతిని సమీక్షించారు. సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి పెంపుతో పాటు కార్మికుల సంక్షేమానికి యాజమాన్యం అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని జీఎం స్పష్టం చేశారు. కార్మికులకు సంబంధించిన సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు యాజమాన్యం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఏఐటీయూసీ నాయకులు కార్మికులకు అవసరమైన పనిముట్లు, రెయిన్‌కోట్లు అందజేయడం, పెండింగ్‌లో ఉన్న టెండల్ సూపర్‌వైజర్ ప్రమోషన్ పరీక్ష నిర్వహించడం, వర్క్‌షాప్‌లో మౌలిక సదుపాయాల కల్పన, ఎస్ అండ్ పీసీ మహిళా సెక్యూరిటీ గార్డులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం, కాసిపేట-1, 1ఏ, 2 గనులకు వెళ్లే రహదారులను మరమ్మతు చేయడం, రహదారుల వెంట పొదలు తొలగించి వీధి దీపాలు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, జీఎం కార్యాలయంలో మహిళల మరుగుదొడ్డి సమీపంలో ప్రహరీ గోడ నిర్మించాలని కోరారు. యూనియన్ ప్రతినిధులు ప్రస్తావించిన అంశాలపై జీఎం సానుకూలంగా స్పందించి, అర్హత కలిగిన సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కార్మికులు, కార్మిక సంఘాలు అందిస్తున్న సహకారం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ కలిసి పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శి అక్బర్ అలీ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ వెంకటస్వామితో పాటు వివిధ శాఖల అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి: కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జులై 31 (క్రైమ్ మిర్రర్) :** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా చేపట్టిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను గడువుకు ముందే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో అనామోలీస్ అధికంగా ఉన్నందున డిజిటలైజేషన్ పూర్తైన తర్వాత సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందులో పేర్కొన్న ధ్రువపత్రాలు సమర్పిస్తే ఓటు హక్కు కొనసాగుతుందని స్పష్టం చేశారు. డబుల్ ఎంట్రీలు, మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్లను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తొలగిస్తామని పేర్కొన్నారు.



ఇంకా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారిని గుర్తించి బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా బూత్ స్థాయి అధికారులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డిజిటలైజేషన్ అనంతరం పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ చేపడతామని, ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1,200 మందికి మించకుండా ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




# మోకిలలో గంజాయి నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ -- శంకర్‌పల్లి:** మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై పద్మ ఈగల్ టీంతో కలిసి మోకిల గ్రామంలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువతకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పదంగా మాదక ద్రవ్యాల విక్రయం లేదా వినియోగం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్సై పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం సభ్యులు, గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

### పురోహిత అర్చక రత్న బిరుదుతో

### ఏల రాము రామానుజాచార్యకు ఘన సత్కారం

### చింతల్ పురోహితునికి అరుదైన పురస్కారం



కుత్బుల్లాపూర్, జూలై 31 (క్రైమ్ మిర్రర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని చింతల్ పురోహితునికి అరుదైన పురోహిత అర్చక రత్న బిరుదుతో ఏల రాము రామానుజాచార్యకు ఘన సత్కారం లభించింది. అఖిల భారత పద్మ బ్రాహ్మణ సంఘం 28వ వార్షికోత్సవ వేడుకలు ఇటీవల తమిళనాడు లోని శ్రీరంగంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగద్గిరి గుట్ట చింతల్ ద్వారకానగర్కు చెందిన ప్రముఖ పురోహితుడు ఏల. రాము రామానుజాచార్యకు ఆయన అందిస్తున్న విశిష్టమైన పౌరోహిత్య, ఆధ్యాత్మిక సేవలను గుర్తించి పురోహిత అర్చక రత్న బిరుదుతో సత్కరిం చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా హాజరైన అఖిల భారత పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం జాతీయ అధ్యక్షులు గుర్రం బొజ్జయ్య శాస్త్రి, తెలంగాణ రాష్ట్ర అధ్య క్షులు రుద్ర పాండు శాస్త్రి, ప్రముఖ పండితులు సీత వంశీ భట్టాచా ర్యులు మాట్లాడుతూ రాము రామానుజాచార్యులు ఎన్నో సంవత్సరా లుగా పౌరోహిత్య రంగంలో విశేష సేవలు అందిస్తూ ధార్మిక విలువ లను సమాజంలో పెంపొందించేందుకు చేస్తున్న కృషి అభినందనీ యమని కొనియాడారు. ఈ అరుదైన గౌరవం లభించడం పట్ల కుటుంబ సభ్యులు, శిష్యులు, భక్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ రాము రామానుజాచార్యులకు అభినందనలు తెలిపారు.



# చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మాతృమూర్తి రుక్కమ్మ మృతిపై టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపం



**కూకట్ పల్లి, జూలై 31 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి గారి మాతృమూర్తి కీ.శే. పట్నం రుక్కమ్మ మరణవార్త తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రుక్కమ్మ చిత్రపటానికి నివాళులర్పించి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, కుటుంబానికి తల్లిని కోల్పోవడం ఎప్పటికీ పూడ్చలేని లోటని పేర్కొన్నారు. ఇలాంటి విషాద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. రుక్కమ్మ ఆత్మకు శాశ్వత శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎస్‌ఏటీ చైర్మన్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శివసేన రెడ్డి కూడా పాల్గొని పట్నం మహేందర్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రుక్కమ్మ మరణం పట్ల తమ సంతాపాన్ని తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే కూకట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి కూడా కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలిపారు. రుక్కమ్మ సేవా భావం, కుటుంబ విలువలను గుర్తు చేసుకుంటూ, ఆమె మృతి కుటుంబానికే కాకుండా ఆమెను ఆదర్శంగా భావించిన అందరికీ తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హాజరైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రుక్కమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, పట్నం మహేందర్ రెడ్డికి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భగవంతుడు వారికి ఈ విషాదాన్ని తట్టుకునే ఆత్మస్థైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమం విషాద వాతావరణంలో జరిగింది. పార్టీ నాయకులు, శ్రేయోభిలా షులు, అనుచరులు పెద్ద సంఖ్యలో హాజరై రుక్కమ్మకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అందరూ రెండు నిమిషాల మౌనం పాటించి, దివంగత రుక్మమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.




## వర్షాలకు కూలిన ఇంటి గోడ...

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ 31 న్యూస్:** కమాన్‌పూర్ మండల పరిధిలోని పేరపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల సంధ్యారాణి ఇంటి గోడ గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కూలిపోయింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ బొంగోని సదయ్య, ఉప సర్పంచ్ ఊరా అశోక్, పంచాయతీ సిబ్బందితో కలిసి కూలిపోయిన ఇల్లును పరిశీలించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా తగిన సహాయం అందేలా చూస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొంగోని సదయ్య మాట్లాడుతూ.. వర్షాల దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థకు చేరిన పాత గోడలు, ఇళ్ల వద్ద ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## గోదావరిఖని మెయిన్ చౌరస్తా షాపింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలించిన BRS నాయకులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, కౌశిక హరి.




**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ జూలై 31 న్యూస్:** రామగుండంలో ఒకరు కట్టడం, ఇంకొకరు కూల్చడం లాంటి గజిబిజి పాలన నడుస్తోందని విమర్శించారు. కాంప్లెక్స్ నిర్మాణాల్లో జరుగుతున్న అక్రమాలపై సింగరేణి విజిలెన్స్ విచారణ జరపాలని, లబ్ధిదారులకు వన్ టైమ్ సెటిల్మెంట్ ద్వారా షాపులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి చేశామని చెప్పే కాంగ్రెస్ నాయకులు, చిన్న వర్షానికే ఇళ్లలోకి వరద నీరు వస్తుంటే ఆ కోట్లాది రూపాయలు ఎటు పోయాయో సమాధానం చెప్పాలని నిలదీశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే. కోరుకంటి చందర్.. కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య యాదవ్ పార్టీ సీనియర్ నాయకులు మురళీధర్ రావు , మూల విజయ రెడ్డి, జే వి రాజు, పట్టణ అధ్యక్షులు మెతుకు దేవరాజు, బొడ్డు రవీందర్, ఇదినూరు శ్రీకాంత్, ఐ సత్యం, మారుతి, దొమ్మేటి. వాసు, కాల్వ శ్రీనివాస్. గడపురం కళ్యాణ్ సత్యవతి, చింటూ సాయి, తదితరులు పాల్గొన్నారు

## భూముల రీ-సర్వేను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

### అన్ని మండలాల్లో రీ-సర్వే పనులను వేగవంతం చేయాలి

### సహకరించని లైసెన్స్ సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేస్తాం

### రెగ్యులర్, లైసెన్స్ సర్వేయర్లతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్



**పెద్దపల్లి, జూలై-31: క్రైమ్ మిర్రర్ న్యూస్:** జిల్లాలో చేపడుతున్న భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, అన్ని మండలాల్లో సర్వే పనులను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మండలాల్లో భూముల రీ-సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా చేపట్టి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియలో నిబంధనలు, పారదర్శకతను కచ్చితంగా పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు నిర్వహించాలని తెలిపారు. ప్రతి సర్వేయర్‌కు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, రీ-సర్వే పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. భూ రికార్డుల ఖచ్చితత్వం కోసం క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలన నిర్వహించాలని అన్నారు. భూముల రీ-సర్వే కార్యక్రమానికి సహకరించని లేదా నిర్లక్ష్యంగా వ్యవహరించే లైసెన్స్ సర్వేయర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వారి లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు పరస్పర సమన్వయంతో పనిచేసి రీ-సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాలో రీ-సర్వే పనుల పురోగతి, మండలాల వారీగా చేపడుతున్న చర్యలు, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారంపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, అదనపు సర్వేయర్ సోమేష్, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి: కలెక్టర్ కుమార్ దీపక్

### ఆగస్టు 9న 'ఛలో మంచిర్యాల' ర్యాలీ, సభ విజయవంతం చేయాలని పిలుపు



**మంచిర్యాల, జూలై 31 (క్రైమ్ మిర్రర్) :** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 9న జిల్లా వ్యాప్తంగా ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, హక్కులు, అభివృద్ధిపై విస్తృత అవగాహన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పిలుపునిచ్చారు. శుక్రవారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యనిర్వహణ కమిటీ ప్రతినిధులతో కలిసి 'ఛలో మంచిర్యాల' కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీ సమాజ అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆదివాసీలకు విద్య, వైద్యం, ఉపాధి, గృహ వసతి, తాగునీరు, రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 9న నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా చేపట్టనున్న 'ఛలో మంచిర్యాల' ర్యాలీ, సభను విజయవంతం చేయాలని, ఆదివాసీ కళలు, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యనిర్వహణ కమిటీ ప్రతినిధులు తట్ర అర్జున్, నైతం లక్ష్మణ్, సోయం జంగు, కుడిమేత తిరుపతి, గంజి రాజన్న, ఆడ జంగు, పెంద్రం హనుమంతు, కొడప అనిల్, కుర్సెంగ వెంకటేష్, పల్లె పృథ్విరాజ్, మడావి వెంకటేష్, పెంద్రం తిరుపతి, గావుడె శ్రావణ్, మేసినేని అరుణ్, గెడం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తాం...

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్...

### రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి..



**క్రైమ్ మిర్రర్ కొందుర్గు:-** కొందుర్గు మండల కేంద్రంలో శుక్రవారం వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో కల్యాణలక్ష్మి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం పరిస్థితులు మారే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించి, మండలంలోని పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ అజం అలీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోగూరి పురుషోత్తం రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జితేందర్, దామోదర్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, మల్లేష్ గౌడ్, బ్యాటరి కృష్ణారెడ్డి, రాములు గౌడ్, కేకే కృష్ణ, సర్పంచ్‌లు విక్రమ్, అంజి, రాజ్‌కుమార్, రమేష్, ప్రభాకర్, అశోక్, యాదయ్య, మల్లయ్య, రామస్వామి, మనయ్య, గాలి శ్రీనివాస్,నర్సింలు, గోపాల్, రాజేందర్ గౌడ్, జంగయ్య, జీపీఓలు హరీష్, నరేష్, శ్రీకాంత్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు..


## స్వర్గీయ సువర్ణ వనమాల దశదిన కార్యక్రమంలో ఘన నివాళులు

### హాజరైన కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ నాయకులు



**పెద్దపల్లి , జూలై 31 : క్రైమ్ మిర్రర్ న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు సహోదరి, మంథని మాజీ సర్పంచ్ స్వర్గీయ సువర్ణ చంటయ్య సతీమణి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు మేనత్త స్వర్గీయ సువర్ణ వనమాల దశదిన కర్మ కార్యక్రమం శుక్రవారం మంథని పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎస్. అన్వర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యక్రమానికి హాజరై స్వర్గీయ సువర్ణ వనమాల చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబీర్ శ్రీనివాస్, ఇనగంటి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ 11వ జాతీయ మహాసభకు చలో బెంగళూరు పోస్టర్ ఆవిష్కరణ




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఆగస్టు 7న బెంగళూరులో జాజుల శ్రీనివాస్ నాయకత్వంలో నిర్వహించనున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 11వ మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను కల్వకుర్తి పట్టణ కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం కల్వకుర్తి తాలూకా అధ్యక్షుడు గొడుగు భాను చందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాగ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా బీసీల హక్కుల పరిరక్షణ, జనాభా ప్రాతిపదికన హక్కుల అమలు, బీసీ కులగణన, విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం వంటి కీలక అంశాల సాధన లక్ష్యంగా ఈ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీసీల సమస్యలపై జాతీయ స్థాయిలో చర్చించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించే ఈ మహాసభను ప్రతి బీసీ బంధువు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీల ఐక్యతే వారి అభివృద్ధికి బలమని, సామాజిక న్యాయం సాధన కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, పుట్ట వెంకయ్య, రామస్వామి, పర్వతాపురం గణేష్, చంద్రమౌళి, జంగయ్య, చిన్న గౌడ్, కొంక అరవింద్ గౌడ్, శివకృష్ణ, ఇస్లావత్ శివ, కావాలి కుమార్, హనుమంత్ శేఖర్, వీరభద్ర, గంగపురం తిరుమలేష్‌తో పాటు బీసీ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# దామర భీమనపల్లిపై ఇంతటి కఠినమా?

## ఫిర్యాదులపై స్పందన ఎక్కడ..? ప్రజల ఆరోగ్యానికి హామీ ఎవరిది..?

## కోమటిరెడ్డి ఎంట్రీతోనే సమస్య పరిష్కారం..




**క్రైమ్ మిర్రర్ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లా దామెర భీమనపల్లి గ్రామంలో అక్రమ కోళ్ల ఫారాల వ్యవహారం, రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతోంది. అనుమతులు లేకుండానే నిర్మాణాలు చేపట్టారని, గ్రామానికి సమీపంలో భారీ కోళ్ల ఫారాలు ఏర్పాటు చేయడం వల్ల, ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై గ్రామస్తులు పలుమార్లు సంబంధిత శాఖల అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించలేదని వారు ఆరోపిస్తు న్నారు. దీనితో "ప్రజల సమస్యల కంటే ప్రభావశీలుల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారా?" అనే ప్రశ్నలు గ్రామంలో వినిపిస్తున్నాయి. గ్రామస్తుల వాదన ప్రకారం.. శాఖలకు అనేకసార్లు ఫిర్యాదులు చేసినా, ఫలితం లేకపోయిందని ప్రజలు చెబుతున్నారు. ప్రతి శాఖ బాధ్యతను మరో శాఖపైకి నెట్టేస్తోందని, చివరకు సమస్య మాత్రం అలాగే మిగిలిపోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల ఆరోగ్యాలపై భయం.. రోజు రోజుకి పెరుగుతున్న దుర్వాసన**

కోళ్ల ఫారాల నుంచి వచ్చే దుర్వాసన, ఈగలు, వ్యర్థాల వల్ల గ్రామంలో చిన్నారులు, వృద్ధులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు అంటున్నారు. శ్వాసకోశ సమస్యలు, అలర్జీలు, ఇతర ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. దీనిపై వైద్యశాఖ, కాలుష్య నియంత్రణ మండలి సమగ్ర పరిశీలన చేపట్టిందా లేదా, అన్నది కూడా స్పష్టత లేకుండా ఉందని వారు ప్రశ్నిస్తున్నారు. ఏది చూడకుండా ఇచ్చిన పలు శాఖల అనుమతులను, పునః పరిశీలన చేసి రద్దు చెయ్యాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.. ఈ వ్యవహారంపై ప్రశ్నించిన కొందరు గ్రామస్తులపై, అక్రమ కేసులు నమోదు చేశారనే ఆరోపణలు కూడా గట్టిగా వినిపిస్తున్నాయి. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చిన వారిపైనే ఒత్తిళ్లు, బెదిరింపులు, కేసులు కావాలనే నమోదవుతున్నాయా అనే సందేహాలు కూడా ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి.!? ఈ అక్రమ కేసుల విషయంలో సంబంధిత ఎస్ఐపై కూడా, ఉన్నత అధికారులు చర్యలు తీసుకున్నారని తెలుస్తుందో.

**అధికారుల మౌనం ఎందుకు..నిర్మాణాలకు అన్ని అనుమతులు ఉన్నాయా?**

ఈ వ్యవహారంపై నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు, స్థానిక అధికారులకు కూడా పలుమార్లు ప్రజలు ఫిర్యాదులు అందజేశారు. అయినప్పటికీ పరిస్థితిలో మార్పు కనిపించలేదని వారు చెబుతున్నారు. ప్రజల విజ్ఞప్తులు అధికార యంత్రాంగం దృష్టికి చేరినా, వాటిపై కార్యాచరణ ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, చట్టబద్ధ అనుమతులు ఈ మూడు అంశాలపై ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. ఈ ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని, చట్టవిరుద్ధ చర్యలు జరిగి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కేవలం మిగతా శాఖల అనుమతుల కోసం, గ్రామ పంచాయతీ అనుమతులు మాత్రమే తీసుకొని, అవే నిర్మాణ అనుమతులు అనే మాదిరిగా, యాజమాన్యం చూపుతుందని స్థానికులు అంటున్నారు. నిర్మాణానికి సంబందించిన డీటీసీపీ, హెచ్ఎండిఏ అనుమతులు లేనేలేవు అని, అలాంటప్పుడు జరుగుతున్న నిర్మాణాలను మండల ఎంపివో ఎందుకు ఆపడం లేదని, కేవలం నోటీసులకే పరిమితమా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ ప్రజా సమస్యపై చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు..

## వృద్ధ మహిళ అదృశ్యం.. పటాన్‌చెరు పోలీసులు గాలింపు



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 31:** పటాన్‌చెరు పట్టణానికి చెందిన పెద్ద బోయిన శివమ్మ (82) అనే వృద్ధ మహిళ ఈ నెల 28వ తేదీ ఉదయం 8 గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఘటనపై ఆమె కుమారుడు పెద్ద బోయిన రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటాన్చెరు పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పటాన్చెరు పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎం. రవీందర్ తెలిపారు. వృద్ధ మహిళ ఆచూకీ ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పటాన్‌చెరు పోలీసులను సంప్రదించి సమాచారం అందించాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి


### కాలనీ అసోసియేషన్‌లకు మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల సూచనలు




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రానున్న బోనాల మహోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉత్సవాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై పోలీసులు విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో పాటు చట్ట నిబంధనలకు లోబడి నిర్వహించాలని సూచించారు. ఊరేగింపులు నిర్వహించే నిర్వాహకులు ముందస్తుగా పోలీసుల అనుమతులు తీసుకోవడంతో పాటు నిర్ణయించిన మార్గాల్లోనే ఊరేగింపులు చేపట్టాలని కోరారు. శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ డీజేలు, సౌండ్ సిస్టమ్‌లను అనుమతించిన సమయాల్లో మాత్రమే వినియోగించాలని స్పష్టం చేశారు. ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నిర్వాహకులు స్వచ్ఛంద సేవకులను ఏర్పాటు చేయాలని, మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా సంఘటనలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పోలీసుల సూచనలను పూర్తిగా పాటిస్తూ బోనాల ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ అధికారులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. ప్రజలందరూ పరస్పర సహకారం, క్రమశిక్షణతో బోనాల పండుగను ఘనంగా నిర్వహించి సామాజిక ఐక్యతను చాటాలని పోలీసులు పిలుపునిచ్చారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బిజెపి పార్టీ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలలోని చాపల గూడెం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఆషాడ మాసం బోనాల పండుగ ఉత్సవాల్లో వికారాబాద్ జిల్లా బిజెపి కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. బోనాల ఉత్సవాలలో మేళ తాళాలతో, పోతురాజుల విన్యాసాలతో, మహిళా తల్లుల బోనాలతో అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి ఉత్సవాలు జరిగాయి. గ్రామ సర్పంచ్ స్వప్న గోపాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్,ఉప సర్పంచ్ గండి అంజమ్మ సిద్దయ్య,గుంటి సాయన్న,గండి శ్రీను, కుమ్మరి బాలరాజ్, గుంటి రాములు, కొండ యాదయ్య, బోరకొండ అంజిలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



## ఎస్ఐఆర్ ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణను పరిశీలించిన పరిగి బీజేపీ పార్టీ ఇంచార్జి మారుతి కిరణ్




క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ సర్ కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం మండల ప్రవాస్ అభియాన్ సందర్భంగా పరిగి బిజెపి పార్టీ ఇన్చార్జి మారుతి కిరణ్ గోనేటి నాయకులతో కలిసి సమీక్షించారు. వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని లక్నాపూర్, మిట్ట కోడూర్, గోవిందపూర్, చిగుళ్లపల్లి, రాఘవపూర్, జాఫర్‌పల్లి,కద్లపూర్,లక్ష్మీదేవిపల్లి, కుదవాన్పూర్, సయ్యద్‌పల్లి, రాపోల్, తొండపల్లి గ్రామాల్లో బీజేపీ పరిగి మండల అధ్యక్షురాలు శ్రీమతి అనసూయ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో పరిగి మండల ప్రభారి బండలింటి రామచంద్రయ్య, పార్టీ బిఎల్‌ఏలు సంబంధిత బిఎల్ఓ లతో కలిసి ఓటరు జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించబడాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అలాగే ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన చేర్పులు, మార్పులు, సవరణలు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలోలి బీజేపీ పరిగి అసెంబ్లీ కన్వీనర్ ఉగ్ర నరసింహ సర్ పరిగి అసెంబ్లీ ఇన్‌చార్జ్ గేరింటి కేశవులు, బీజేపీ సీనియర్ నాయకులు దోమ రమేష్ కుమార్ గారు, శ్రీ నస్కల్ వెంకటయ్య,మల్లేష్, రవికుమార్ ,శ్యాంసుందర్ గారు, బీజేపీ యువ నాయకులు మనోహర్ గౌడ్,వివేకానంద, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బి ఎల్ ఎ-2లు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు మాద్రి పృథ్వీరాజ్

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 31: పటాన్‌చెరు నియోజకవర్గంలోని అమీన్‌పూర్ మండల పరిధిలో కిష్టారెడ్డిపేట, అశోక్‌నగర్ ప్రాంతాల్లో నిర్వహించిన బోనాల తొట్టెల ఊరేగింపు కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిష్టారెడ్డిపేట గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ ఏడుపాయల దుర్గమ్మ తల్లి దేవాలయంలో నిర్వహించిన కల్యాణ మహోత్సవానికి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం అశోక్‌నగర్ పరిధిలోని కాకతీయ నగర్‌లో జయ దుర్గ భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. యువకులతో కలిసి ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ వేడుకల్లో సందడి చేశారు. ఈ సందర్భంగా స్థానిక యువతతో కొంతసేపు ముచ్చటిస్తూ బోనాల పండుగను ఐక్యతకు, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా అభివర్ణించారు.

## వనస్థలిపురం పోలీసులు చాకచక్యంగా స్పందించి అరగంటలోనే బాలుడి ఆచూకీ గుర్తింపు

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్ , జూలై 31:** వనస్థలిపురం పోలీసుల వేగవంతమైన చర్యలతో తప్పిపోయిన బాలుడి ఆచూకీ అరగంటలోనే గుర్తించడం జరిగింది.వివరాల్లోకి వెళితే, నిన్న సాయంత్రం సుమారు 6:00 గంటల సమయంలో సాహెబ్‌నగర్‌కు చెందిన హాజీముల్లా వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన కుమారుడు మహమ్మద్ అలీ సాయంత్రం 6:00 గంటల నుంచి కనిపించడం లేదని ఆయన పోలీసులకు తెలియజేశారు.దీనిపై వెంటనే స్పందించిన వనస్థలిపురం ఇన్స్పెక్టర్ రవి బాబు ఆదేశాల మేరకు ఎస్సై నాగరాజు, రవి నాయక్ పర్యవేక్షణలో పోలీస్ కానిస్టేబుల్ బి. రాజేందర్ సీసీటీవీ కెమెరాలను పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు కేవలం అరగంట వ్యవధిలోనే బాలుడి ఆచూకీని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.ఈ సందర్భంగా స్థానికులు వనస్థలిపురం పోలీసుల అప్రమత్తత, వేగవంతమైన స్పందనను ఇన్స్పెక్టర్ రవి బాబు అభినందించారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.